నేటి దినపత్రిక
# సూర్య
ప్రకాశం బాపట్ల
గురువారం
16 నవంబరు
2023
పేజీలు 12



## అరాచక ప్రభుత్వానికి అంతం తప్పదు

### రాష్ట్ర శ్రేయస్సు కోసం జగన్ ప్రభుత్వాన్ని సమిష్టిగా ఓడిద్దాం

### తెదేపా - జనసేన సమన్వయ సమావేశంలో ముత్తుముల, బెల్లంకొండ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగిస్తూ ప్రజలను వేధించుకు తింటున్న జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూకటి వేళ్ళతో సహా పెకిలించి వేద్దామని గిద్దలూరు తెదేపా ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి, జనసేన ఇంచార్జ్ బెల్లంకొండ సాయిబాబు, శ్రేణులకు పిలుపునిచ్చారు. గిద్దలూరు పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన టీడీపీ - జనసేన సమన్వయ కమిటీ సమావేశంలో గిద్దలూరు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇరుపార్టీల ఇంచార్జ్‌లు మాట్లాడుతూ రాష్ట్రంలో అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి అన్నీ వర్గాలను వేదించటమే పనిగా పెట్టుకున్నారని, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం

మిగతా 3లో

## ఓటమి భయంతో ఓట్ల దొంగతనం

### ప్రతి కార్యకర్త ఉక్కు సంకల్పంతో పని చేయాలి
### చంద్రన్నను సీఎం చేసే వరకు విశ్రమించేది లేదు
### తెలుగుదేశంతోనే రాష్ట్రానికి స్వర్ణ యుగం
### రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం నిరంకుశ పాలన
### దళితులకు పథకాలను దూరం చేసిన ఘనత జగన్‌దే
### ఇడుపులపాడులో 'మన పల్లెకు మన ఏలూరి'కి విశేష స్పందన

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రతి కార్యకర్త ఉక్కు సంకల్పంతో పనిచేయాలని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పాలనలో రాష్ట్రలో స్వర్ణ యుగం అన్నారు. నేడు వైసిపి పాలనలో రాష్ట్రం దుర్భిక్షం నెలకొందన్నారు. బుధవారం ఇంకొల్లు మండలం ఇడుపులపాడు లో మన పల్లెకు మన ఏలూరి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఏలూరి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో



ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం ప్రభుత్వం మళ్లీ అధికారం లోకి రావడం ఖాయమన్నారు. రాష్ట్రానికి చంద్రబాబు విజనరీ, అనుభవం అవసరమన్నారు. చంద్రబాబు దేశంలోనే అత్యంత అనుభవం సమర్ధత కలిగిన నేత అన్నారు. చంద్రబాబు పాలనతో రాష్ట్ర పునర్నిర్మాణం జరుగుతుంద న్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అరాచకం విధ్వంసం తప్ప అభివృద్ధి లేదన్నారు. దళితుల పథకాలను తొలగించి

మిగతా 3లో



### సర్వేకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి
### రౌండ్ టేబుల్ సమావేశంలో కలెక్టర్ దినేష్‌కుమార్

## 27 నుంచి 'కులగణన సర్వే' ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో వివిధ సామాజిక వర్గాలకు సంబంధించిన వివరాలను కచ్చితమైన గణాంకాలతో సేకరించడానికి ఈ నెల 27 నుంచి 'కుల గణన సర్వే' నిర్వహించబోతున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. ఈ ప్రక్రియలో అధికార యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించాలని వివిధ కుల సంఘాలను, మత పెద్దలను ఆయన కోరారు. ఈ అంశంపై వారితో బుధవారం ఆయన కలెక్టరేట్ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కులగణన సర్వే ఉద్దేశా



లను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ఆయా వర్గాల వారికి మరింత మెరుగ్గా అందేలా విధానపరమైన నిర్ణయం తీసుకోవడంలో ఉపయోగకరంగా ఉండటానికి ప్రభుత్వం ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి జగన్నాథరావు, జిల్లా బి.సి. సంక్షేమ అధికారి అంజల, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సురేష్ కన్నా, బి.సి. కార్పొరేషన్ ఈ.డి. వెంకటేశ్వరావు, ఎస్.సి. కార్పొరేషన్ ఈ.డి. అర్జున్ నాయక్, జిల్లా సచివాలయాల నోడల్ ఆఫీసర్ ఉషారాణి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## గెలుపే లక్ష్యంగా పని చేయాలి: మాజీ ఎమ్మెల్యే ఉగ్ర



## రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు చంద్రన్న భరోసా: గొట్టిపాటి

# చేయి చేయి కలుపుదాం రాష్ట్రం నుండి వైయస్సార్సీపీని తరిమికొడదాం

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని ఎంఎస్ఆర్ కళ్యాణ మండపం లో నిర్వహించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం - జనసేన ఆత్మీయ సమావేశం ను బాపట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇం చార్జ్ వేగేశన నరేంద్ర వర్మ, జనసేన పార్టీ కోఆర్డినేటర్ నామన వెంకట శివన్నారాయణ ఇరు పార్టీ నాయకులుతో కలసి ఆత్మీయ సమావేశం నిర్వహించా రు.ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ రాష్ట్రములో అరాచక పాలన కొనసాగిస్తున్న వైసిపీ పార్టీ మెడ లు వంచడానికి సమిష్టి గా కృషి చేయాలన్నారు. సానుభూతి తో అధికారం లోకి వచ్చిన రాష్ట్ర




ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలను మోసం చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారు.ఈ నెల 17వ తేది నుండి భవిష్యత్ గ్యారంటీ ఇంటింటి ప్రచార కార్యక్రమాని తెలుగు దేశం పార్టీ - జనసేన పార్టీ నాయకులు సమన్వయతో నిర్వహిస్తాం.జనసేన - తెలుగు దేశం పార్టీ లు రాబోయే ఎన్నిక లలో

**వేగేశన నరేంద్ర వర్మ**

కలసి పని చేసి విజయం సాధిం చాలన్నారు. జనసేన పార్టీ కోఆర్డి నేటర్ నామన వెంకట శివన్నారాయణ మాట్లాడుతూ సైకో ప్రభుత్వాన్ని తరిమి కొట్టటానికి జనసేన పార్టీ,తెలు గుదేశం పార్టీ కలిసి పనిచేస్తాయని అన్నారు. కుటుంబ సారథులు, క్లస్టర్ ఇన్చార్జిలను, జనసేన పార్టీ నాయకులు, కార్య కర్తలు, జనసైనికులను అనుసంధానం చేస్తూ రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిని గెలుపుంచుకొని అసెంబ్లీకి పంపుతాము. ఈ కార్యక్రమం లో బాపట్ల నియోజకవర్గ తెలుగదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ పుస్తక ప్రదర్శన, వ్యాసరచన పోటీలు



కొల్లూరు, మేజర్‌న్యూస్: 56 వ, జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం కొల్లూరు శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శనను వేమూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉప్పు శిరీషా ప్రారంభించారు. తదనంతరం చైర్మన్ శిరీషా విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన మరియు పుస్తకాలు చదవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం సబ్ జూనియర్స్ కు గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు, జూనియర్స్ కు దీపావళి పండుగ- విశిష్టత మరియు సీనియర్స్‌కు చంద్రయాన్-3 అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించడమైనది. ఈ పోటీలను శ్రీ సాయి వాసవి విద్యాసంస్థల డైరెక్టర్ ఉప్పు శ్రీనివాసరావు, బాలుర ఉన్నత పాఠశాల సైన్సు ఉపాధ్యాయులు డేవిడ్, తెలుగు ఉపాధ్యాయులు రాంబాబు, బాలికల ఉన్నత పాఠశాల నుండి ల్యాబ్ అసిస్టెంట్ ఆర్. శ్రీనివా సచార్యులు, మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బి .ఎఫ్. ఎస్ ఉపాధ్యా యులు సిహెచ్ .సుధా కర్, గ్రంథాలయ అధికారి వై .రాంబాబు పర్య వేక్షించా రు. ఈ కార్యక్రమా నికి అధిక సంఖ్యలో విద్యార్థి ని విద్యార్థులు మరియు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు మూడు చక్రాల సైకిల్ అందజేసిన ఎమ్మెల్యే



రేపల్లె, మేజర్‌న్యూస్: నగరం మాండలం బెల్లంవారి పాలెం గ్రామానికి చెందిన కర్ర శ్రీనివాసరావు కు నగరం గ్రామనికి చెందిన ఉప్పాల వీర్లంకయ్య లకు బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అనగాని సత్య ప్రసాద్ మూడు చక్రాల సైకిల్ లను అందచేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వితంతువులకు రగ్గులు పంపిణీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పటణం దగ్గు మల్లి వారి పాలెం నందు దగ్గు మల్లి దీనభాస్కర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కీర్తిశేషులు గుండాల నీలాంబరం సతీమణి కీర్తిశేషులు గుండాల రవి కుమారి జ్ఞాపకార్థం ఆమె జన్మదినాన్ని పురస్కరించుకొని దగ్గు మల్లి కెనడీ ఇంటి ఆవరణలో ఏర్పాటు చేయబడిన వితంతువులకు శాసనసభ్యులు కోన రఘుపతి చేతుల మీదుగా 220 మందికి రగ్గులు పంపిణీ చేశారు. ఆది ఆంధ్ర కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు విజయ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ మా తల్లిదండ్రులు మాకు నేర్పిన నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు బైబిల్ సూక్తి స్ఫూర్తితో ప్రతి సంవత్సరం మా తల్లి జన్మదిన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లోబుల్ తెలుగు మినిస్ట్రీస్ ప్రెసిడెంట్ గద్దె లివింగ్టన్, గుండాల సాల్మన్ రాజు, విజయ దేవిడ్రాజు, వినోద్ ఆశ జయరాజ్, విమల్ స్వర్ణ రాజు, బిల్లా. స్టాన్లి, గాబ్రియేలు, పెరికల జోసెఫ్, మోటాను వెంకటస్వామి, యాతం బాబురావు, తురిమెళ్ళ అ మేశ్వరరావు, వైఎస్ఆర్సిపి టౌన్ ప్రెసిడెంట్ సుధీర్ బాబు,గ్రామ పెద్దలు,యువత పాల్గొన్నారు.

## బడికి రాని విద్యార్థులను బడికి పంపాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: బడికి రాని విద్యార్థులను బడికి పంపాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఎంతైనా ఉందని రాష్ట్ర వన్య కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్,మాజీ కౌన్సిలర్ చెన్ను లక్ష్మణరావు(ఎల్.జి) తల్లిదండ్రులకు సూచించారు. బుధవారం పట్టణ పరిధిలో గల 13 వార్డులోని శ్రీ వినోభావే మున్సిపల్ ప్రాథమిక పాఠశాలను సందర్శి%శీ%చి ఉపాధ్యాయులను అడిగి సమాచారం తెలుసుకుని బడికి రాని పిల్లల తల్లిదండ్రులను పిలిచి వారి కష్ట సుఖాలు తెలుసుకుని ప్రతిరోజు తమ పిల్లలను పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులు కోరారు. గతంలో స్కూలుకు వెళ్లి చదువుకోవాలంటే ఎలాంటి సౌకర్యాలు కూడా ఉండేవి కాదని ప్రస్తుతం జగనన్న అధికారం చేపట్టిన నాటి నుంచి విద్య వైద్య రంగాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తూ ప్రతి పాఠశాలలను ఆధునికరించారని ఆయన తెలిపారు. ప్రతి విద్యార్థి చదువుకుని తమ కుటుంబాలను ఆర్థికంగా స్థిరపరుచుకోవాలనే దృఢ సంకల్పంతోనే జగనన్న పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థికి కావలసిన అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంలో భాగంగానే బూట్లు, సాక్సు, యూనిఫాం, పుస్తకాలు, బ్యాగు, బెల్టు, అదేవిధంగా యూని



ఫాం కుట్టు ఖర్చులు డబ్బులు కూడా అందిస్తున్నారని నోట్ బుక్స్ పుస్తకాలు అదే క్రమంలో ప్రతి సంవత్సరం తల్లి ఖాతాలో 15000 వేస్తూ విద్యారంగాని ప్రోత్సహిస్తున్నారని ఆయన తెలిపారు. సామాన్య కుటుంబం లో పిల్లలకు అందించలేని పౌష్టికాహారాన్ని జగనన్న అందిస్తున్నారని ప్రతి రోజు కోడి గుడ్డు,రాగి జావ, చిక్కి అందిస్తున్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం మనం చూస్తున్న పాఠశాలల అభివృద్ధి విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహా లను దృష్టిలో ఉంచుకుని ప్రతి తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలకు పంపాలించాలి ఎల్.జి కోరారు.

## 376 వ రోజు అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 376 వ రోజు వట్టి చెరుకూరు కి చెందిన దేవరపల్లి జెస్సికా మొదటి పుట్టిన రోజు సంద ర్భంగా వారి తల్లిద ండ్రులు చిన్నరాజు - ప్రవల్లిక సహ కారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వామ్యులు అయ్యి తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్ర వర్మ ధన్యవాదాలు తెలియజేశారు.

## యానాది ఫిషర్ మెన్ సొసైటీ ఎన్నిక

రేపల్లె, మేజర్‌న్యూస్: పట్టణంలో గల యానాది కుటుంబీకులు వారి ఆర్థిక స్థితి గతులను మెరుగు పరుచుకు నేందుకు యానాది ఫిషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ ని ఏర్పాటు చేసుకున్నారు.అందులో భాగంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు అధ్యక్షులుగా మెలిక శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా కోమరగిరి శ్రీరాములు, కార్యదర్శి గా పొట్లూరి దుర్గా ప్రసాద్,కమిటీ సభ్యులు గా తలకొల రాంబాబు,యాటగిరి దుర్గారావు,మెలిక పెద్ద వీర్లం కయ్య, యాన్సీరి శ్రీను,మెలిక దాసు,రాపూరి శివయ్య,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను రాష్ట్ర వన్య కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చెన్ను లక్ష్మణరావు (ఎల్.జి),వైఎస్సార్ పార్టీ నాయకులు కట్ట సుబ్బారావు, ప్రముఖ న్యాయవాది దారం సాంబ శివ రావు లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్.జి మాట్లాడుతూ ఎన్నిక



అయిన సభ్యులు అంతా సామాజిక వర్గాని ఆర్థిక పరంగా అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. అంతేకాకుండా సామాజిక వర్గాని పరంగా కష్ట సుఖాలో ముందుడి కుటుంబాలకు అందుబాటులో ఉండాలని సూచించారు. సొసైటీ నిధుల విషయం లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతినెల సమావేశం ఏర్పాటు చేసుకుని అందరికీ సమాచారం తెలియచేయాలని సూచించారు.

## చిరంజీవి గాయత్రిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలం లోని గూడవల్లి గ్రామానికి చెందిన అద్దంకి గిరిధర్ రజిని దంపతుల కుమార్తె గాయత్రి పుష్పాలంకరణ ఫంక్షన్ కు రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, మాజీ యాడ్ చైర్మన్ ఆలపాటి వెంకటసు బ్బయ్య, గూడవల్లి మాజీ సర్పంచ్ వీరంకి సాంబ శివరావు, గ్రామపంచా యతీ వైస్ సర్పంచ్ పాగోలు సాంబశివ రావు పాల్గొన్నారు.

## మెజారిటీ పెరుగుతుంది అని చెబుతున్నారు ఈ ఓట్లు చూసెనా

బాపట్ల, మేజర్‌న్యూస్: కొత్తగా విడుదలైన ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలపై కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బాపట్ల టిడిపి ఇన్చార్జ్ నరేంద్ర వర్మ ఇటీవల డిసెంబర్ 27 వ తేదిన ప్రచురించిన ఓటర్ల జాబితాలో ఇంచుమించు 2000 పైన చనిపోయిన వారి ఓట్లు మరియు 2000 కు పైగా డుప్లికేట్ ఓట్లు మరియు జీరో డోర్ నెంబర్ మీద వున్న ఓట్లు మరియు ఒకే ఇంటి డోర్ నెంబర్ మీద 10 కంటే ఎక్కువ ఉన్న ఓట్లు ఉన్నాయని బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ నరేంద్ర వర్మ జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తో మర్యాద పూర్వకంగా సమావేశమై ఓటర్ల జాబిత తయారీలో జరిగిన అవకతవకలపై చర్చించి, చనిపోయిన వారి ఓట్లను మరి యు డుప్లికేటే ఓట్లు మరియు జీరో డోర్ నెంబర్ ఓట్లు, ఒకటే



డోర్ నెంబర్ మీద ఉన్న ఓట్లు మీద విచారణ జరిపి వాటిని తొలగించాల్సిందిగా మనవి చేసారు. ఈ సమావేశం లో బాపట్ల పట్టణ టిడిపి అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు మరియు సీనియర్ నాయకులు ఫరీద్ మస్తాన్ పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ మాటూరి రామారావు శాఖా గ్రం థాలయం లో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవా లలో భాగంగా రెండవ రోజై న బుధవారం పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చేసినారు.ఈ పుస్తక ప్రదర్శనకు ఎంపీపీ ఎస్ ఉర్దూ ప్రధానోపాధ్యాయులు ఎండి ఖలీల్ లూల్లా, ఎంపీపీ ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ అల్తాఫ్ హుస్సేన్ లు ప్రారంభించారు. అనంతరం ప్రధానోపాధ్యా యులు, పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యత,మరియు మాదక ద్రవ్యాలు-దుష్ప్రభావం,పై విద్యార్థులకు అవగాహన కల్పించా రు.అనంతరం విద్యార్థులకు నీతి కథ వ్రాయడంపై పోటీలు నిర్వహించినారు.ఈ పోటీలలో వివిధ పాఠశాలకు చెందిన 39 మందివి ద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్ర



మంలో శాఖా గ్రంథాలయాధి కారి కలపాల సుభోష్ చంద్రబోస్ విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## 37వ డివిజన్‌లో 'నారీ కోసం - నాగ సత్యలతమ్మ'



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'నారీ కోసం - నాగ సత్యలతమ్మ' ఒంగోలు నగరంలోని 37వ డివిజన్ సుజాతనగర్ 6వ లైన్‌లో స్థానిక మహిళలు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై చర్చించి అనంతరం జనార్ధన్ హయాంలో సుజాతనగర్ అభివృద్ధి పథంలో నడిస్తే నేడు ప్రస్తుత ప్రభుత్వ పాలనలో సుజాతనగర్ ని దోమలనగర్‌గా చేశారని మండిపడ్డారు. చిన్న వర్షం కురిసినా రోడ్లు చెరువులని తలపిస్తున్నాయని, అందరూ కలిసి కష్టపడి పనిచేసి నారా చంద్రబాబు నాయుడు, దామచర్ల జనార్ధన్‌ను గెలిపించుకోవాలని, ఒంగోలు నగరం మరింత అభివృద్ధి బాటలో నిలపాలని నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక 37వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## న్యాయవాది విజయ్‌కుమార్‌పై దాడిని ఖండించిన 'బత్తుల'



అద్దంకి, మేజర్‌న్యూస్: నంద్యాల జిల్లా కొలిమిగుంట్లలో దళిత న్యాయవాది మంద విజయ్ కుమార్ పై జరిగిన దాడి న్యాయవాదులపై జరిగిన దాడిగా భావించి తీవ్రంగా ఖండిస్తున్నట్లు బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ న్యాయ విభాగం అధ్యక్షులు బత్తుల రామకోటయ్య అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు ఈ దాడిని తీవ్రంగా పరిగణించాలని అన్నారు. జగన్మోహన్ రెడ్డి నిరంకుశ విధానాలు తమ పార్టీ కార్యకర్తలను కూడా అదే బాటలో నడిపిస్తున్నాయనడానికి విజయ్ కుమార్ పై దాడి నిలువుటద్దంలా నిలుస్తుందన్నారు. వైసీపీకి చెందిన కబ్జాదారులు, గూండాలు, రౌడీలు తమ నిరంకుశ విధానాలను నిలదీసిన వారిపై అడ్డుకున్న వారిపై దాడులకు తెగబడుతున్నారని ఇవి జగన్మోహన్ రెడ్డి కొంతమంది ప్రభుత్వ పెద్దలు వెనకుండి ప్రోత్సహిస్తూ రాష్ట్ర ప్రజలను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో న్యాయవాదులు బెదిరే ప్రసక్తే లేదని హెచ్చరించారు. పేదల భూములను కాపాడేందుకు పోరాటం చేస్తున్న న్యాయవాది విజయ్ కుమార్ పై దాడి చేసిన నిందితులకు శిక్ష పడే వరకు న్యాయవాదులంతా అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే న్యాయవాదిపై దాడి చేసిన బెదిరించిన నియమితులందరినీ చట్టపరంగా, కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.







## ఓటమి భయంతో ఓట్ల దొంగతనం

**మొదటి పేజీ తరువాయి** అధికార మదంతో దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. జగన్ ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. చంద్రన్న సీఎంని చేసేవరకు ప్రతి కార్యకర్త నాయకుడు విశ్రమంచకుండా పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం నిరంకుశ పాలనకు కాలం చెల్లిందన్నారు. జగన్ పాలనలో రాష్ట్రం ఒక అభివృద్ధి కూడా నోచుకోలేదని ధ్వజమెత్తారు.దోచుకోవడం దాచుకోవడం తప్ప రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదన్నారు.

ఓడిపోతామనే భయంతో ఓట్ల దొంగతనం చేస్తున్నారన్నారు. అడ్డదారుల్లో అధికారం కోసం పర్చూరు నియోజకవర్గంలో 14 ఓట్లకు తొలగించేందుకు కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గెలిచే సత్తా లేక ఓడిపోతామని భయంతో రాష్ట్రవ్యాప్తంగా జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వానికి నూకలు చెల్లాయన్నారు.





**సమస్యలు తెలుసుకుంటూ...**

ఇడుపులపాడులో ఎమ్మెల్యే ఏలూరి పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తొలుత పోలేరమ్మ ఆలయంలో ఎమ్మెల్యే ఏలూరికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆంజనేయ స్వామి దేవాలయంలో కొబ్బరికాయ కొట్టి పాదయాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు పూల వర్షం కురిపిస్తూ గుమ్మడికాయలతో దిష్టి తీశారు. అడుగడుగునా ఏలూరికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అధినేత చంద్రబాబుతో రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ , మన పల్లెకు మన ఏలూరి కరపత్రాలు అందిస్తూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగారు. వృద్ధులు మహిళలు చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ... జగన్ అసమర్ధ పాలన తీరును ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు, వీరయ్య, శంజుద్దీన్, అంబటి మురళి గోరంట్ల సురేష్, ఈదర శ్రీనివాసరావు, పంగులూరి పాపారావు, ఈదర శ్రీను, కనుమూరి శివ, గోరంట్ల బ్రహ్మయ్య, అంబటి రాజ్యలక్ష్మి, పెద్దయ్య, శ్యామ్, అశోక్, అంబటి సింగయ్య, గోరంట్ల సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

## అరాచక ప్రభుత్వానికి అంతం తప్పదు

**మొదటి పేజీ తరువాయి** టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ సమిష్టి పోరాటానికి సిద్ధమయ్యారని, వారి ఆదేశాల మేరకు గిద్దలూరు నియోజకవర్గంలో కూడా కలిసికట్టుగా కృషి చేసి, రాష్ట్రంలో వైసీపీని ఇంటికి పంపేందుకు ప్రతి ఒక్కరూ సిద్ధంగా ఉండాలని ప్రతి గ్రామంలో సమన్వయంతో పని చేసి రాష్ట్ర భవిష్యత్తు, మన పిల్లల భవిష్యత్తు టీడీపీ జనసేన ఉమ్మడి ప్రభుత్వంతోనే సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన సైనికులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు జడ్పిటిసి బుడత మధుసూదన్ యాదవ్, మాజీ ఎంపీటీసీ పాలుగుళ్ల ప్రతాప్ రెడ్డి, అర్ధవీడు మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, కంభం మండల అధ్యక్షుడు తోట శ్రీను, బెస్తవారిపేట మండల పార్టీ అధ్యక్షుడు సొరెడ్డి మోహన్‌రెడ్డి, కోమరోలు మండల పార్టీ అధ్యక్షుడు బొనేని వెంకటేశ్వర్లు, రాచర్ల మండల పార్టీ అధ్యక్షుడు కటికె యోగానంద్, గిద్దలూరు మండల పార్టీ అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, గిద్దలూరు పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షానేషవలి, కౌన్సిలర్ బిల్లా రమేష్ పాలుగుళ్ల చిన్న శ్రీనివాస రెడ్డి, తిమ్మాపురం సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య, కొమ్మునురు సర్పంచ్ కర్నాటి రామసుబ్బారెడ్డి, ఎంపీ చెరువు సర్పంచ్ తాళ్ళ శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర బీసీ నాయకులు బైలడుగు బాలయ్య యాదవ్, రాష్ట్ర ఎస్సి సెల్ నాయకులు గోన చెన్నకేశవులు, ఒంగోలు పార్లమెంట్ టీడీపీ నాయకులు షేక్ పెద్ద బాషా, గోపారపు గోపాల్ రెడ్డి, కేతం శ్రీను, గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి, అనీస్ అహ్మద్, బోయిళ్ళపల్లి కిషోర్, అత్తర్ దాదా, సిరిగిరి నరేంద్ర, సిరిగిరి వెంకటపతి, దుత్తా బాలీశ్వరయ్య, బొజ్జా రంగనాథ్, ఉలాపు బాలచెన్నయ్య, ఎలిశెట్టి వెంకటప్ప, నల్లబోతుల శ్రీను, యామ సంజయ్, బద్రి గోపాల్ రెడ్డి, బొందలపాటి వెంకటేశ్వర్లు, నల్లబోతుల రమాదేవి, మాజీ సర్పంచ్ కడియం శేషగిరి రావు, బీసీ నాయకులు ఓ. వెంకటయ్య యాదవ్, నంది శ్రీను, మాజీ ఎంపీటీసీ ముత్తుముల సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ ముచ్చుకుంట్ల రామ సుబ్బయ్య, మాజీ సర్పంచ్ కోటయ్య, కంభం మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి మల్లికార్జున, బెస్తవారిపేట మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి గుంటిక నరసింహా యాదవ్, కోమరోలు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి బిజ్జాల తిరుమల రెడ్డి గిద్దలూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి నరసింహులు గిద్దలూరు పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి పందిటీ రజనిబాబు, వైశ్య నాయకులు బీసు అరుణ్ కుమార్, ఐత కృష్ణ, మహిళా నేతలు బొంతా లక్ష్మిదేవి, ఆవుల లక్ష్మిదేవి, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి లంకా నరసింహారావు, జిల్లా సంయుక్త కార్యదర్శులు గజ్జలకొండ నారాయణ, కాల్వ బాల రంగయ్య, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు ఉదయగిరి మల్లికార్జున, కంభం మండల అధ్యక్షుడు తాడిశెట్టి ప్రసాద్, అర్ధవీడు మండల అధ్యక్షుడు కలగొట్ల అల్లురయ్య, రాచర్ల మండల అధ్యక్షుడు అలిశెట్టి వెంకటేశ్వర్లు, గిద్దలూరు మండల అధ్యక్షుడు అంద్రా జుల రాజశేఖర్, బెస్తవారపేట మండల అధ్యక్షుడు ముంతల మధు సుదన్ రెడ్డి,కోమరోలు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, టీడీపీ జనసేన కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు.




**GIDDALUR NAGARA PANCHAYAT**

E-Procurement Tender Notice Roc.No.48/2023/E1, Dt.: 15-11-2023

Nit No. 52/2023-24/E1 to 56/2023 - 24, Dt : 15.11.2023

(5 Works)

General Fund - Rs. 15.50 Lakhs (5 Works)

Further Details can be seen at 'e' procurment Market place in www.eprocurement.ap.gov.in officer inviting bids Commissioner, Giddalur Nagara Panchayat, Giddalur, Andhra Pradesh.

Ph. 8978382340

Commissioner
Giddalur Nagara Panchayat

**మునిసిపల్ పరిపాలనా విభాగము**

ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ నెం. 900/2023-24 నుండి 925/2023-24 వరకు, తేది : 15-11-2023

1. మొత్తం పనుల సంఖ్య : 26
2. మొత్తం పనుల అంచనా విలువ : రూ. 407.36 లక్షలు
3. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు ప్రారంభ తేది : 16-11-2023 సాయంత్రం 4.00 గం. నుండి
4. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యమగు చివరి తేది : 30-11-2023 సాయంత్రం 4.00 గం. వరకు
5. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో ఆన్‌లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయము : 30-11-2023 సాయంత్రం 4.15 గం.ల వరకు
6. టెక్నికల్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము : 30-11-2023 సాయంత్రం 4.30 గం.లకు
7. ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము : 30-11-2023 సాయంత్రం 4.45 గం.లకు

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా
www.eprocurement.gov.in

వివరములకు : 98499 06599

సం// కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ

## చంద్రబాబునాయుడు మాకు ష్యూరిటి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాకు షూరిటీ గ ఉండి భవిష్యత్తుకు ఆయనే గ్యారెంటీ ఇస్తారని కొత్తపాలెం కోదండ రామస్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ లంకోజి మల్లేశ్వరరావు అన్నారు.బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా బుధవారం వేమూరు మండ లం చావలి శివారు కొత్తపాలెం గ్రామం లో119వ బూత్ నందు ఇంటింటికి తిరిగి కార్యక్రమాలు నిర్వహిం చారు.పార్టీ రూపొందించిన భవిష్యత్తు గ్యారంటీ, బాం డ్లను పూర్తి చేసి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ 2024లో చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రంలో రామ రాజ్య స్థాపన జరగ బోతుందని,ప్రజలు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పార్ధసారథి,తోట వెంకట సుబ్బారావు,కోడే సాయిబాబా తదితర పార్టీ నాయకు లు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

**భట్టిప్రోలులో...**



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాకు షూరిటీ గ ఉండి భవిష్యత్తుకు ఆయనే గ్యారెంటీ ఇస్తారని కొత్తపాలెం కోదండ రామస్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ లంకోజి మల్లేశ్వరరావు అన్నారు.బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా వేమూరు మండలం చావలి శివారు కొత్తపాలెం గ్రామంలో119వ బూత్ నందు ఇంటింటికి తిరిగి కార్యక్ర మాలు నిర్వహించారు.పార్టీ రూపొందించిన భవిష్యత్తు గ్యారంటీ, బాండ్లను పూర్తి చేసి కుటుంబ సభ్యులకు అంద జేశారు.ఈ సందర్భంగా మల్లేశ్వరరావు మాట్లాడుతూ 2024లో చంద్రబాబు నాయుడు సారధ్యంలో రాష్ట్రంలో రామరాజ్యం నెలకొన బోతుందని, ప్రజలు ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీకి అండగా ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పార్ధసారథి,తోట వెంకట సుబ్బారావు, కోడే సాయిబాబా తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు వల్ల ఎన్నో అనర్థాలు



కర్లపాలెం,మేజర్‌న్యూస్: బాల్య వివాహాలు వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతాయని ప్రధానోపాధ్యాయులు పి.విజయభాస్కర్ రెడ్డి అన్నారు. కర్లపాలెం ఎం వి రాజుపాలెం హైస్కూల్ లో ఐ సి డి ఎస్ ,బాలల సంం క్షణ విభాగం ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన సద స్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వయస్సులో వివాహాలు చేయడం వల్ల మాతృ ,శిశు మరణాలు సంభవించ వచ్చన్నా రు.బాలకలలో రక్తహీనత ఏర్పడవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో ఐ సి ఎస్ పురుషోత్తం ,ఐ సి డి ఎస్ సూపర్వైజర్ నాగమల్లేశ్వరి ఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయం నందు పుస్తక ప్రదర్శన ఏర్పాటు



బాపట్ల,మేజర్‌న్యూస్: 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంలో భాగంగా బుధవారం బాపట్ల శాఖా గ్రంథాలయం నందు పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేసి ఉన్నారు .ఈ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు కే.మాలాద్రి, ప్రిన్సిపల్, బాపట్ల ప్రభుత్వ డిగ్రీ మహిళా కళాశాల. ఈ పుస్తక ప్రదర్శనలో ఏర్పాటుచేసిన పుస్తకా లను డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ,స్కూల్ విద్యార్థిని విద్యా ర్థులు పాల్గొని పుస్తకాల గురించి తెలు సుకున్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సభకు గ్రంథాలయ అధికారి ఏ. శివాజీ గణేషన్, అధ్యక్షత వహించి శాఖా గ్రం థాలయము నందు గల పుస్తకాలు ,వాటి వివరాలను విద్యార్థిని విద్యార్థుల కు తెలిపి ఉన్నారు. ఖాళీ సమయంలో సెల్ఫోన్ చేతిలో నుంచి పక్కనపెట్టి గ్రంథాలయానికి వచ్చి ఆ పుస్తకాలను ఉపయోగించుకోవాల్సిందిగా వారిని కొరారు.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కె. మాలాద్రి తన ప్రసంగంలో ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానా నికి చేరటానికి ఉపయోగపడే మార్గమే గ్రంథాలయాలు అని కళాశాల విద్యా ర్థుల విద్యార్థులకు తెలిపి ఉన్నారు .ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యమును ఏర్పాటు చేసుకొని దానిని సాధించటా నికి గ్రంథాలయాలను ఉపయోగిం చుకొని సమాజంలో గౌరవ స్థానమును పొందవలెనని తెలిపి ఉన్నారు. దేశంలో ఎంతోమంది ఉన్నత స్థానానికి వెళ్లిన వారు గ్రంథాలయాలు ఉపయోగించు కోవడం వల్లే ఆ స్థానానికి వెళ్లగలిగారని అన్నారు. నేటి యువత మాదకద్రవ్యా లకు అలవాటు పడి చెడు మార్గంలో వెళుతున్నారని ,దానివల్ల వారు వారి కుటుంబ సభ్యుల కు గౌరవ స్థానాన్ని లేకుండా చేస్తున్నారని, కావున నేటి యువత మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారి తల్లిదండ్రులు ఎంత కష్టపడి మనల్ని చదివిస్తున్నారో తెలుసుకొని వారికి మంచి పేరు తీసుకొచ్చే విధంగా కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాల ని ,ఖాళీ సమయంలో గ్రంథాలయా లకు వెళ్లి అక్కడ ఉన్న పుస్తకాలను చదువుకొని విజ్ఞానాన్ని సంపాదించు కోవాలని అన్నారు. అలాగే మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆదర్శ డిగ్రీ కళాశాల, లెక్చరర్ ,సత్యానంద విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాలయా లకు వెళ్లి అక్కడ గల న్యూస్ పేపర్లను చదువుకొని వారి జీవితంలో ఒక లక్ష్యం ఏర్పాటు చేసు కొని దాన్ని సాధించుకోవ టానికి గ్రంథాల యాలను ఉపయోగిం చుకోవాలని ,సెల్ ఫోన్ కు బానిస కాకుండా పుస్తకా ల్ని చదువుకొని ప్రయోజకులు కావాలని చెప్పి ఉన్నారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ పి సి సాయి బాబు, వెంకటేశ్వర్ రెడ్డి , ఎం నరసిం హారావు, విద్యార్థిని విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త జగన్మోహన్ రెడ్డి



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా పేద ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అందించి, సంక్షేమ సృష్టికర్తగా జగన్మోహన్ రెడ్డి నిలిచారని మండల పరిషత్ అధ్యక్షురాలు, జడ్పిటిసి సభ్యురాలు, దావూరి వెంకట లలి త మల్లేశ్వర రావు,తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ లు అన్నారు.భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆంధ్రప్రదేశ్ కి ఎందు కు కావాలి,మరియు బాబూ సాకులు మానుకో,జగనన్న మా నమ్మకం కార్యక్రమం గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు అధ్యక్షతన బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ జగనన్న ఎందుకు కావాలంటే, అమ్మఒడి, ఇళ్ల పట్టాలు,ఎస్సీ,ఎస్టీ, బీసీలకు 18,750 ఆసరా ఇళ్ల పట్టాలు, సుమారు 33 లక్షల రైతు భరోసా,కాపు నేస్తం ఇంకా అనేక సంక్షేమ పథకాలు ఇస్తానని చెప్పి దమ్ముగా అందించాలన్నారు. అందుకని జగనన్న ఆంధ్రప్రదేశ్ కు కావాలని చెప్పారు. జడ్పిటిసి మాట్లాడుతూ నేతన్న నేస్తం, గోరుముద్ద,ఫీజు రియంబర్స్మెంట్,నాడు-నేడు కార్యక్రమాలను చేస్తున్నారు కనుకనే జగనన్న కావాలని తెలిపారు.ఈ కార్యక్ర మంలో మండల పార్టీ అధ్యక్షులు ఎం శ్రీను,వైస్ ఎంపీపీ కే పిచ్చియ్య శాస్త్రి,కోఆప్షన్ సభ్యులు షేక్ సలీం, ఇవోపిఆర్డి టీ ఉహారాణి,వైస్ ప్రెసిడెంట్ కర్రా జయశ్రీ వాలంటీర్లు, కార్యకర్తలు,అధికారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మాల కులస్తులకు 45 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వాలి

### న్యాయవాది కర్రా ప్రతాప్



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: ఆర్థికంగా, సామాజికంగా, రాజకీ యంగా వెనకబడిన మాల కులస్తులకు 45 సంవత్సరాలకే పింఛన్ అందజేయాలని ప్రముఖ న్యాయవాది, దళిత హక్కుల ఉద్యమ నేత కర్రా ప్రతాప్ బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా ను కోరారు. బుధవారం చెరుకుపల్లిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన జగన్ అన్నకు చెబుదాం కార్యక్ర మంలో కలెక్టర్ ని కలిసి ఆంధ్రప్రదేశ్ లో మాల కులస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వెనకబడి ఉన్న మాల కులస్తులకు కులవృత్తి లేకపోవడంతో ప్రతి పని చేస్తూ జీవనాధారం కొనసాగించుకుంటున్నారన్నారు. కులవృత్తి లేకపోవడంతో అన్ని రకాల కుల వృత్తులను చేస్తూ మాలకుల స్తులు శారీరకం గా కుచించుకుపోయి ఆయుష్షు తగ్గిపోయి త్వరగా మృతి చెందుతున్నారన్నారు. మాల జాతి యొక్క జీవన విధానాన్ని గమనించి కుటుంబంలో పెద్దకు 45 సంవత్సరాలకే సామాజిక పింఛన్ ఇప్పించాలని కోరారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా మాల కులస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీఎం జగన్మోహన్ రెడ్డికి చేరవేసి మాల కులస్తుల విన్నపాన్ని పరిశీలించి తగు న్యాయం చేయాలని న్యాయవాది కర్రా ప్రతాప్ కలెక్టర్‌ను కోరారు.

# కుష్టు వ్యాధి అంటువ్యాధి కాదు



రేపల్లె, మేజర్‌న్యూస్: కుష్టు వ్యాధి అంటువ్యాధి కాదు పాపము శాపం వలన వచ్చినది కాదని డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ సారంగపాణి తెలిపారు. బుధవారం స్థానిక పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో స్పర్శ కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ స్పర్శ జ్ఞానం లేని రాగి రంగు మచ్చలు వేళ్ళు తిమ్మిర్లు కనురెప్పలు మూతపడకపోవడం మచ్చలపై వెంట్రుకలు రాలిపోవడం చెమట పట్టకపోవడం వంటి లక్షణాలు కలిగి ఉంటే కుష్టు అనుమానితులుగా గుర్తించవచ్చు అని తెలిపారు. వెంటనే గుర్తించి తగిన పరీక్షలు చేసుకొని వ్యాధి నిర్ధారణ అయిన వెంటనే చికిత్స తీసుకున్నట్లయి తే వ్యాదీని నిర్మూలించవచ్చు అని ఆయన తెలిపారు.ఈ వ్యాధి మైకో బ్యాక్టీరియా అనే సూక్ష్మ క్రిమి వలన వస్తుందన్నారు. ఈ వ్యాధిని ప్రథమ దశలోని గుర్తించి తగిన చికిత్స తీసుకోవడం వలన అంగవైకల్యము నివారించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈ.వి.ఆర్ గిరి కుమారి, తెలుగు లెక్చరర్ జె సుమతి, మలేరియా సూపర్వైజర్ ఎల్లయ్య, టీ.బి. సూపర్వైజర్ జి చక్రధర్, ఏఎన్ఎంలు ఫాతిమా ఆషా దుర్గ పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలతో జ్ఞానం పెంపొందుతుంది



కర్లపాలెం, మేజర్‌న్యూస్: గ్రంథాల యాలలోని గ్రంథాలను చదవడం వల్ల విద్యార్థులలో జ్ఞానం పెంపొందుతుందని కర్లపాలెం హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు ఎస్.వేణుమాధవ్ అన్నారు.కర్లపా లెం శాఖ గ్రంథాలయంలో 56 వ గ్రంథా లయ వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన నిర్వహించారు. పుస్తకాలు చదవడం వల్ల ఉపయోగాలను ,గ్రంథాలయ ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ విజయసారధి ,బి.సుబ్బారెడ్డి ,గ్రంథాలయ అధికారి టి వి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిషేధిత పదార్థాలతో ఆరోగ్య సమస్యలు



నగరం, మేజర్‌న్యూస్: విద్యార్థులు గంజా యి, ఖైనీ, గుట్కాలాంటి నిషేధిత పదా ర్థాలు తీసుకోవటంతో ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని రూరల్ లైవ్‌స్టాక్ యూనిట్ జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ ఆర్. విజయసారధి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మంత్రి పాలెం శాఖా గ్రంథాలయంలో నిర్వహి స్తున్న వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రద ర్శన నిర్వహించారు. వెటర్నరీ ఆఫీసర్ విజయసారధి మాట్లాడుతూ గ్రంథాల యాలను వినియోగించుకుంటూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలంటూ వివి ధ అంశాలపై విద్యార్థులకు అవగాహ న కల్పించారు. కార్యక్రమంలో గ్రం థాలయ ఇన్‌చార్జి లైబ్రేరియన్ జొన్నా బ్రహ్మేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మెరిట్ విద్యార్థులను ప్రోత్సహించేందుకు జాతీయస్థాయి ప్రతిభా పోటీ పరీక్ష



**- కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ డైరెక్టర్ శ్రీనివాసరావు -**

ఒంగోలు, మేజర్‌న్యూస్: కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విజయవాడ హైదరాబాద్ క్యాంపస్‌లలో 2024 25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయస్థాయిలో ప్రతిభ పరీక్షని డిసెంబర్ 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ జె. శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం ఒంగోలు శ్రీ చైతన్య కళాశాల ఆవరణలో పోటీ పరీక్షకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయస్థాయిలో జరిగే ఈ పరీక్షలో ప్రతిభావంతులైన విద్యార్థులకు 100 కోట్ల రూపాయల మేర మెరిట్ స్కాలర్‌షిప్స్ అందజేయనున్నట్లు వివరించారు అదేవిధంగా కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మౌలిక వసతులు కల్పిస్తున్నామని ప్రపంచంలోని అనేక ప్రముఖ విశ్వవిద్యాలయాలతో ఒప్పందం చేసుకొని అత్యుత్తమ విద్యను అందిస్తున్నామని తెలియజేశారు.

విద్యార్థుల్లో నైపుణ్యాలన్నీఅభివృద్ధి చేస్తూ 100 శాతం క్యాంపస్ ప్లేస్మెంట్స్ కోసం ప్రత్యేక కార్యచరణ అమలు చేస్తున్నామని ప్రస్తుత విద్యా సంవత్సరంలో జాతీయ అంతర్జాతీయ కంపెనీలలో తమ విద్యార్థులు 4600కు పైగా ఫ్రీ క్యాంపస్ ప్లేస్మెంట్స్ ఆఫర్ పొందారని వారిలో సంవత్సరానికి 40 లక్షల నుండి 60 లక్షల వరకు అత్యధిక వేతనాలు పొందిన వారు కూడా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ఇంటర్నేషనల్ అడ్మిషన్స్ ఇంచార్జ్ డాక్టర్ జె షణ్ముఖ కుమార్, ఆంధ్రప్రదేశ్ కర్ణాటక కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ జోనల్ హెడ్‌బి శివరామకృష్ణ, చైతన్య కళాశాల డీన్ రామకృష్ణ, ప్రిన్సిపల్స్ వెంకయ్య, రామాంజనేయులు, శ్రీధర్, రామిరెడ్డి, కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రకాశం, నెల్లూరు జిల్లా మేనేజర్ రాంబాబు ఆంజనేయ, వరప్రసాదరావు, ఆర్ శేఖర్‌బాబు, కళ్యాణ్, ఏ. మస్తాన్‌వలి, కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కుల జనగణన చేపట్టండి



మార్కాపురం, మేజర్‌న్యూస్: మనదేశంలో కుల జనగణన జరపాలన్న డిమాండ్ను దశాబ్దాలుగా వినిపిస్తున్న స్వాతంత్రం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు ఆ పని చేసి ఉండకపోవడం అత్యంత బాధాకరం ఇటీవల కాలంలో బీహార్‌లో జరిగిన కార్యక్రమంలో విజయవంతమైన తర్వాత బీసీ జనాభా సుమారు 64శాతం ఉన్నదని బహిర్గతమైంది. ఆ తర్వాత అనేక రాష్ట్రాల ముఖ్య మంత్రులు కుల జన గణ మన చేపట్టడం ద్వారా ప్రతి ఒక్క కులం శాతం ఎంతో తేల్చే పనిలో పడ్డారు. అదే క్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా మన రాష్ట్రంలో కుల జనగణన చేపట్టడానికి పచ్చ జెండా ఊపడంతో బుధవారం ఆ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న పరిస్థితుల్లో అభినందన పూర్వకంగా మార్కాపురం బీసీ భవన్లో వివిధ కులాలకు చెందిన బీసీ మిత్రులు హాజరై తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పిఎల్‌పి యాదవ్ రంగస్వామి గౌడ్, పురుషోత్తం చక్రపాణి యాదవ్, దూదేకుల ఆదాం సాహెబ్, గొట్టిపాడియ రజక శ్రీను, నాగార్జున గౌడ్, మండ్ల శ్రీనివాస్, రమణ గౌడ్, రంగారావు గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, రంగారావు నాయిలు పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో గత సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా బీసీ కార్తిక వనభోజనాలను నిర్వహించాలని తీర్మానించి ఈ నెల 19వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు బీసీ భవన్‌లో సమావేశం నిర్వహించాలని కూడా పేర్కొన్నారు. గత సంవత్సరం నిర్వహించిన బీసీ కార్తీక వనభోజనాలు నింపిన స్ఫూర్తితో అనేకమంది బీసీ మిత్రులు త్వరలో నిర్వహించబోవు వనభోజనాలలో ఎక్కువ సంఖ్యలో పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి: ఎంఈఓ



కంభం, మేజర్‌న్యూస్: స్థానిక ఆదిఆంధ్ర ప్రాథమిక పాఠశాలను బుధవారం మండల విద్యాశాఖాధికారి బి.మాల్యాద్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, వసతులు, విద్యార్థుల సంఖ్య, హాజరు, అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. తెలుగు ఆంగ్లంలో విద్యార్థుల భాషా సామర్థ్యాలను పరిశీలించి, పద్యము, భావాలను రాగయుక్తంగా పలికేలా సూచనలు చేశారు. గణితంలో చతుర్విధ ప్రక్రియలపై విద్యార్థుల అవగాహనను పరీక్షించారు. ఈ సందర్భంగా రాగి జావ, గుడ్లు, చిక్కీల నాణ్యత గడువు తేదీలను పరిశీలించి, పౌష్టికాహార విలువలను విద్యార్థులకు వివరించారు. జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యానికి ఉపయుక్తంగా ఉంటుందనీ, అందులో ఉన్న పోషకాలు శారీరక, మానసిక అభివృద్ధికి సహాయకారిగా ఉంటాయనీ, విద్యార్థులందరూ పాఠశాలలో పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం. సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో కాశీరామ్‌సింగ్ చేరిక



మార్కాపురం, మేజర్‌న్యూస్: అల్లూరి పోలేరమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ బలహీన వర్గాల నాయకుడు బొందిలి కాశీరాంసింగ్ బుధవారం జనసేన పార్టీలో చేరారు. జనసేనపార్టీ, మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ జనసేన పార్టీ కార్యాలయంలో ఆయనకు జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

## 'వై నీడ్ ఎపి జగన్'లో చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య




గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని ఏబీయమ్ పాలెం సచివాలయంలో "ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా గిద్దలూరు నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య హాజరై తొలుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వార్డు సచివాలయం ద్వారా ప్రజలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా అందిన లబ్ది గణాంకాల ప్రదర్శనబోర్డ్ ప్రారంభించిన తదుపరి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ పార్టీలకు అతీతంగా అవినీతి వివక్ష అశ్రిత పక్షపాతానికి తావు లేకుండా అర్హులైనప్రతి ఒక్కరికి సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుంది అన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్లు ఆర్‌డి రామకృష్ణ, కాత దీపికా, గిద్దలూరు నగర పంచాయతీ కమిషనర్ రామకృష్ణయ్య, వార్డు కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, జెసి ఏస్ కన్వీనర్, సచివాలయం కన్వీనర్స్, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్స్ పాల్గొన్నారు.

## 2వ రోజు ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయం, వెలిగండ్ల నందు బుధవారం నాడు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండవ రోజు పుస్తక ప్రదర్శన, మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడినది. విద్యార్థులచే కథలు చదివించుట, కథలు చెప్పించుట కొత్త పుస్తకములను ప్రదర్శనలుగా పెట్టారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు ఆళ్ల భాస్కర్, గ్రామ పెద్దలు చిట్టి వెంకట నరసింహులు, మాదక ద్రవ్యాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 22 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయం-4లో ఆంధ్రప్రదేశ్‌కీ జగన్ ఎందుకు కావాలి



మార్టూరు, మేజర్‌న్యూస్: సచివాలయం-4 పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం మార్టూరు వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే 'కార్యక్రమంలో భాగంగా' మా నమ్మకం నువ్వే జగనన్న 'మార్టూరు గ్రామ వార్డు సచివాలయ -4పరిధిలో ఇప్పటికే జగనన్న ప్రభుత్వంలో అందించిన లబ్ధికి సంబంధించిన పోస్టర్ మండల వైఎస్ఆర్సీపీ నాయకులు ఆవిష్కరించారు. అనంతరం మార్టూరు గ్రామ సచివాలయ-4 పరిధి కిషోర్ కాలనీలో ఏర్పాటు చేసిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మార్టూరు అధ్యక్షుడు బాబు నాయక్, మార్టూరు మండల కన్వీనర్ పఠాన్ కాలేశావలి, మార్టూరు మండల జేసీయస్ కన్వీనర్ సన్నీ,బాపట్ల జిల్లా వాక్ఫ్ బోర్డ్ సెక్రెటరీ గడ్డం మస్తాన్ వలి, మార్టూరు గ్రామ సర్పంచ్ రాజనాయక్, ఉప సర్పంచ్ రామారావు,మండల నాయకులు సులేమాన్, ఎంపీటీసీ కరిముల్లా, మార్టూరు మండల ఎస్సీ సెల్ కన్వీనర్ అట్లూరి సుఖేందర్రావు, కొండ మస్తాన్,వైయస్సార్ బుడే, మైలా నాగేశ్వరావు, మోషే నాయక్, రామయ్య, కెమెరా సుబ్బయ్య,చిమ్మిరి బండ శీను, గంగయ్య, పెద్ద వెంకటేశులు, పర్చూరు నియోజకవర్గం సోషల్ మీడియా కో కన్వీనర్ షేక్ రఫీ, యావ నాయకులు షేక్ జానీ బాషా, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ వాలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక కృష్ణవేణి స్కూల్ నందు బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాసరెడ్డి జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆ తరువాత ఉపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ బాలల దినోత్సవం గురించి పిల్లలకు వివరించడం జరిగింది. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలకు వ్యాసరచన, డిబేట్ పోటీలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్స్ మెడల్స్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ ప్రవీణ్ కుమార్, వై.వెంకటలక్ష్మి, కే.మమత, జాకీర, హేమలత, మాబున్ని, అంజలి, రేఖ, మంజు, శిరీష, అంజలి, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రైతులకు 15వ విడత పి.యం కిసాన్ నిధుల విడుదల



తాళ్లూరు,మేజర్‌న్యూస్: మండలంలో 8276 మందికి రూ.1,71,52,000లు రైతుల ఖాతాల్లోకి జమ చేసినట్లు, అవి అన్నీ త్వరలోనే రైతుల ఖాతాల్లోకి వస్తాయన్నీ మండల వ్యవసాయాధికారి బి. ప్రసాదరావు తెలిపారు. శివరాంపురం గ్రామంలో క్షేత్ర పర్యటనలో భాగంగా పి.పి.ఎల్ ఎరువుల కంపెనీవారి ఆధ్వర్యంలో రైతులకు లైవ్ టెలి ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, మండలంలోని 8276 మంది 1 కోటి 71 లక్ష, 52వేల రూపాయలు త్వరలోనే వారి ఖాతాలలో జమ అవుతాయని తెలిపారు. వ్యవసాయానికి సంబంధించిన అన్ని రకాల సేవలను, అన్నదాతలకు ఒకే చోట అందించేందుకు ప్రధాన మంత్ర కిసాన్ కేంద్రాలు ద్వారా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎఓ తెలిపారు. కార్యక్రమంలో వి.ఎ.ఎ రాజశేఖర్ రెడ్డి, పి.పి.యల్ కంపెనీ ఫీల్డ్ స్టాప్ కే.వెంకటరావు, ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

## జగన్మోహన రెడ్డి సారథ్యంలో

# రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి

### అందుకే జగనన్న రాష్ట్రానికి కావాలి - మంత్రి డాక్టర్ నాగార్జున



భట్టిప్రోలు,మేజర్ న్యూస్: రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రానికి తిరిగి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ మెరుగు నాగార్జున అన్నారు.బుధవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు సచివాలయం-1 పరిధిలో ఇస్లాంపేట లో ఆయన మా భవిష్యత్తు నువ్వే జగనన్న కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి తిరిగి వారికి సంక్షేమ పథకాలు అందుతున్న తీరు గురించి అడిగి తెలుసుకున్నారు.అంతేకాకుండా భవిష్యత్తులో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ఎందుకు కావాలి అనే అంశంపై గృహస్థులకు ఆయన వివరించారు.ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమం మరియు అభివృద్ధి సక్రమంగా ముందుకు సాగాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు.తన పరిపాలన మీకు నచ్చితేనే ఓటు వేయండని ధైర్యంగా అడగగలిగిన ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డే అన్నారు.ప్రజలంతా జగన్మోహన్ రెడ్డికి అండగా ఉండి మరల ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పార్టీ రూపొందించిన జగనన్న ఎందుకు కావాలి బుక్లెట్లను ప్రతి ఇంటి వద్ద పంచిపెట్టారు.ఈ కార్యక్రమానికి భట్టిప్రోలు గ్రామ సర్పంచ్ ధారా రవికిరణమయీ చన్నయ్య అధ్యక్షత వహించగా అతిథులుగా మండల పరిషత్ అధ్యక్షురాలు దావూరి లలిత మల్లేశ్వరరావు,జిల్లా పరిషత్ సభ్యురాలు తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు కవుతరపు పిచ్చయ్య శాస్త్రి,గ్రామ ఉపసర్పంచ్ బూర్లే రాంప్రసాద్,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సలీం,జిల్లా యువజన విభాగం కార్యదర్శి పీ జీ అరుణ్ శాస్త్రి,తలకోల యల్ల మంద,నబి,కుక్కల భూషణరావు,కుందేటి రమేష్,కౌతరపు శ్రీనివాసరావు,షేక్ ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైజ్‌లో అట్టహాసంగా ముగిసిన జెఎన్‌టియు కాకినాడ సెంట్రల్ జోన్ క్రీడా పోటీలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపములో రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్‌లో 2 రోజులపాటు నిర్వహించిన యూనివర్సిటీ క్రీడా పోటీలు నేడు విజయవంతముగా ముగిశాయని కళాశాల సెక్రటరీ శిద్దా హనుమంత రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నుండి సుమారు 37 కళాశాలల విద్యార్థిని విద్యార్థులు క్రీడలలో పాల్గొని వారి ప్రతిభ ను ప్రదర్శించి కార్యక్రమాన్ని విజయవంతము చేసినట్లు కళాశాల డైరెక్టర్ భాస్కర రావు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైస్ చైర్మన్ శిద్దా సూర్యప్రకాష్ మాట్లాడుతూ క్రీడల పట్ల విద్యార్థులకు ఉన్న ఆసక్తి, వారు ప్రదర్శించిన క్రీడా స్ఫూర్తిని చూసి వారిని అభినందించారు. కబడ్డీ బాలికల విభాగములో ఎస్‌ఆర్‌జిఇసి గుడ్లవెల్లూరు చెస్ బాలుర విభాగ ములో ఎస్‌ఆర్‌కెఆర్ భీమవరం, చెస్ బాలికల విభాగములో శ్రీ విష్ణు ఫర్ ఉమన్ భీమవరం టెన్నిస్ బాలుర విభాగములో జెఎన్‌టియు కాకినాడ టెన్నిస్ బాలికల విభాగములో రైజ్ కృష్ణ సాయి ప్రకాశం విద్యార్థులు ప్రథ మ విజేతలుగా నిలిచారు. అనంతరము విజేతలకు బహుమతులను సెక్రట రీ శిద్దా హనుమంత రావు, శిద్దా సూర్య ప్రకాశం రావు చేతుల మీదుగా ఇవ్వడము జరిగింది. చివరగా అళగప్ప యూనివర్సిటీలో సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ జెఎన్‌టియు కాకినాడ తరుపున కబడ్డీ బాలికల విభాగములో ఆడేందుకు 16 విద్యార్థుల టీంను ఎంపిక చేయటము జరిగింది. అందులో రైజ్ కళాశాల నుండి ఇద్దరు విద్యార్థినులు (ఎన్.నంది ని, ఎ.జాహ్నవి) ఎంపిక అయ్యారని ఫిజికల్ డైరెక్టర్స్ హిమచంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం అనంతరము పలు కళాశాలల ఫిజికల్ డైరెక్టర్స్, విద్యార్థులు మాట్లాడుతూ రైజ్ కళాశాల వారు యూని వర్సిటీ సెంట్రల్ జోన్ క్రీడా పోటీలను నిర్వహించటము మొదటి సారి చాలా బాగా నిర్వహించారని, వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన వారికి ట్రాన్స్పోర్ట్, వసతి, భోజన సదుపాయాలు చాల బాగా ఏర్పాటు చేసారని ఆనందం వ్యక్తం చేస్తూ మెనేజిమెంట్ వారికి అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రైజ్ కళాశాల మేనేజిమెంట్, డైరెక్టర్ భాస్కరరావు, ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం, ఫిజికల్ డైరెక్టర్స్ హిమచంద్రబాబు, సుబ్బారావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# మహిళ సాధికారతే తెలుగుదేశం పార్టీ ధ్యేయం

### - మల్లాది



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: చంద్రబాబు తోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని, మహిళల సాధికారతే తెదేపా ధ్యేయ మని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని గూడ వల్లి గ్రామంలో భవిష్యత్ గ్యారెంటీ-బాబు షూరిటీ, మహిళా శక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మినీ మేనిఫెస్టో భవిష్యత్ గ్యారెంటీ పథకాలను గ్రామ ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ ముందుకు సాగారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్ర బాబు సీఎం అవగానే తల్లికి వందనం పేరుతో ఎంతమంది పిల్లలు ఉన్నా వారి చదువు నిమిత్తం ఒక్కొక్కరికి ఏడాదికి 15వేల రూపాయలు అందజేస్తాము అన్నారు. ఆడబిడ్డ నిధి నుండి 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు సాయం, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తాం అని ఆయన తెలిపారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు 3000 రూపాయలు చొప్పున సాయం అందుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి రక్షత నీటి కుళాయిలు ద్వారా తాగునీరు అందిస్తామని తెలిపారు. ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తామని ఆయన తెలియజేశారు. ఇలా మేనిఫెస్టోలోని పథకాలను ప్రజలకు వివరిస్తూ భవిష్యత్ గ్యారెంటీ- బాబు షూరిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు తెలుగు యువత అధ్యక్షులు ఉప్పల సాంబ శివరావు, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి వి శ్రీనివాసరావు, మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షులు వీరంకి వెంకట శివ, కందుల వెంకటేశ్వరరావు, గూడవల్లి టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు గోగినేని సీతారామయ్య, గూడవల్లి మాజీ సర్పంచ్ వీరంకి సాంబశివరావు, వైస్ సర్పంచ్ పాగోలు సాంబశివరావు, గోగినేని రామాంజనేయులు, క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ, రాము, మాజీ సర్పంచ్ ఆలపాటి వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం: కలెక్టర్ రంజిత్ భాష



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: ప్రజల నుండి వచ్చిన అర్జీలను త్వరలో పరిష్కరిస్తాం అని బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా తెలిపారు.చెరుకుపల్లి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో బుధవారం జరిగిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. స్పందన కార్యక్రమంలో ప్రజలు 66 అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 90 శాతం హామీలను అమలు చేశామని, ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న పేదలకు 90 రోజుల్లో ఇంటి పట్టా పంపిణీ చేస్తాం. పారిశుద్ధ్య కార్యక్రమాలు మండలంలో సక్రమంగా జరగడం లేదని వస్తున్న ఫిర్యాదులపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా రోగ్యమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ మని తెలిపారు. మురికి కాల్వలు పరిశుభ్రంగా ఉండేలా ఎప్పటి కప్పుడు పూడికతీత పనులు చేపట్టా లన్నారు. పింఛన్ కావాలంటూ వచ్చిన దరఖాస్తులపై తక్షణమే క్షేత్రస్థాయి లో విచారించి అర్హులకు సంక్షేమ ఫలాలు అందించాలని అధికారులను ఆయన ఆదేశిం చారు. జగనన్నకు చెబుదాం వెబ్ పోర్టల్‌లో ఇప్పటివరకు 279 అర్జీ లు నమోదు అయ్యాయన్నారు. అధిక స్థాయిలో పరిష్కరించినప్ప టికీ 19 అర్జీలు పునరావృతం కావడ ంపై ఆయన ఆరా తీశారు. జిల్లాలో ని ఎస్టీల కొరకు ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఆధార్ కార్డులు జారీ చేశామన్నారు. ఆరుంబాక గ్రామంలో నలుగురు ఎస్టి చిన్నారులకు ఆధార్ కార్డులు ఎందుకు ఇవ్వలేదని అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారుల నుంచి సరైన సమాధానం రాకపోవ డంతో సంబంధిత అధికా రులు, సచివాలయ సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు పనిచేయడం కొరకు మాత్రమే మీకు ఉద్యోగాలు ఉన్నా యనే విషయాన్ని మర్చిపోవద్దని ఆయన హెచ్చరించారు. వివాహ ధ్రువీకరణ పత్రం లేదంటూ కావూరి పాలెంలోని ఒక మహిళా రైతు దరఖాస్తును తిరస్కరిం చడంపై మండల స్థాయి అధికారు లు, సచివాలయ సిబ్బందిని ఆయ న నిలదీశారు. చిత్తశుద్ధితో పనిచేయాలంటూ ప్రభుత్వ ఉద్యోగులకు ఆయన మార్గ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సిహెచ్ శ్రీధర్, రేపల్లె ఆర్డిఓ బి.ఎస్.హేలా షారోన్, ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి తమ్మాజీరావు, తహశీల్దార్ బి.వెంకటేశ్వర్లు, డిఎల్పిఓ తాతా శివశంకరరావు, ఎంపీడీవో నాగలక్ష్మి, ఈఓపిఆర్డి జి మురళీ కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయాలన్నదే లక్ష్యంగా పనిచేయాలి

### 'వై ఎపి నీడ్స్ జగన్'లో ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 2019 సంవత్సరంలో వైసీపీ ప్రభుత్వం 152 సీట్లు సాధించి అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాలుగున్నర సంవత్సరాల పరిపాలన పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కిందని ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ తెలిపారు. బుధ వారం మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం ఎంపీడీవో కే.జలాజాస్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ పాల్గొన్నారు. సచివాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డ్ ఆవిష్కరణ చేపట్టారు ఆ తరువాత ఈ గ్రామంలో ఏఏ శాఖకు ఎంత నిధులతో ఈ గ్రామం అభివృద్ధికి చేపట్టిందో వాటి వివరాలను ఏర్పాటు చేసిన గ్రామసభలో ప్రజలకు వినిపించారు కావున గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి పోల్చి చూడాలని రాబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ జెండా ఎగురవేందుకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అయితే సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటరీ వ్యవస్థ ద్వారా వచ్చిన తర్వాత గ్రామాల్లో మండలాల్లో నాయకులకు కార్యకర్తలకు వారి ద్వారా సంక్షేమ పథకాలు నేరుగా ప్రజల వద్దకే పరిపాలన అందే విధముగా ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు అభివృద్ధి అంటే గ్రామాల్లో రోడ్లు వేయడమే కాదు మా గ్రామంలో ఏం చేశారు. ఉపయోగపడిందా లేదా చేసే పని మంచిదా కాదా ఆలోచించుకోవాల్సిన అవసరం ప్రజలకు ఎంతో అవసరం ఉందన్నారు. ఇటువంటి ప్రభుత్వం చైతన్య సంక్షేమ పథకాలు ప్రజలకు ఒక వరంగా అందించిన ఘనత కూడా ఈ ప్రభుత్వానికి దక్కిందన్నారు. ఈ మండలంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి అభివృద్ధికి ఈ మండలంలో ఎంతో నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించినందుకు మాగుంట కుటుంబానికి ఈ మండల ప్రజలు రుణపడి ఉంటామని ఎంపీపీ బెల్లం నిర్మల సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, మండల సచివాల కన్వీనర్ టి.రామచంద్రయ్య, నోడల్ అధికారి అంజలి దేవి, పంచాయతీ కార్యదర్శి కిషోర్, మాజీ సర్పంచ్ బెల్లం సుబ్బారావు పాల్గొన్నారు.

# వెంకయ్య ఆశ్రమంలో సూపర్ స్టార్ కృష్ణ వర్ధంతి వేడుకలు

మార్టూరు, మేజర్‌న్యూస్: విజయనగర్ కాలనీ వెంకయ్య సోషల్ వెల్ఫేర్ సొసైటీ ఆశ్రమంలో మార్టూ రు మండల మహేష్ బాబు ఫ్యాన్స్ (ఒక్కడు యూత్) సభ్యులు షేక్.సుభాని(బ్యాటరీ వర్క్స్), షేక్. నాగూర్ సరీఫ్ (ఇస్మాయిల్ టీ స్టాల్) ఆశ్రమ ంలో వృద్ధులకు అన్నదానం చేశారు. స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం మస్తాన్ వలి (బాపట్ల జిల్లా వక్ఫ్ బోర్డు కార్యదర్శి), షేక్ ఖాదర్ బాషా, షేక్ కరిముల్లా, షేక్ మస్తాన్ (బ్యాటరీ వర్క్స్), పఠాన్ అజిత్, ఇతరు లు పాల్గొ న్నారు. గడ్డం మస్తాన్ వలి కృష్ణ చిత్రప టానికి పూలమాల వేశారు. మస్తాన్ వలి మాట్లాడు తూ కృష్ణ సినీ నటుడుగా, దర్శకుడుగా, నిర్మాతగా ఎన్నో సేవలు అందించారు. 1989లో ఏలూరు లోక్ సభ సభ్యులుగా సేవనందించారని ప్రశంసిం చారు. ఆశ్రమ అధ్యక్షులు తన్నీరు శివ రాజేష్ దాతలకు ధన్యవాదాలు తెలిపారు.



# ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి



## అంబేద్కర్ వర్ధంతి సభ బ్రోచర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో డిసెంబర్ 6వ తేదీన జరగనున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సభ బ్రోచర్‌ను జిల్లాకలెక్టర్ దినేష్‌కుమార్ ఆవిష్కరించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్‌లో జరిగిన బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కొనియాడారు. డిసెంబర్ 6వ తేదీన తప్పనిసరిగా నేను హాజరవుతానని నిర్వాహకులకు తెలిపారు. ఈ సందర్భంగా మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు సుజన్ మాదిగ కలెక్టర్ తో మాట్లాడుతూ గత 6 సంవత్సరాల నుండి మాదిగ సంక్షేమ పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి సభ జరుగుతున్నామని, ఈ సభకు జిల్లా అధికారులను, రాజకీయ నాయకులను, దళిత సంఘాల నాయకులను ఆహ్వానిస్తామని, సుమారు 1500 పైగా వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తామని, అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను ప్రజలకు తెలియజేస్తామని, ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని కలెక్టర్‌కు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర డప్పు చర్మకారుల సంఘం అధ్యక్షులు ఆంజనేయులు మాదిగ, కళల దండోరా ఎడిటర్ ప్రసాద్, ఎంఎస్‌పిఎస్ నాయకులు కన్నా మాదిగ, అభిషేక్ మాదిగ, శేఖర్ మాదిగ, ఎలియాజర్ మాదిగ, శాంతన స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ జయ కుమార్, పలువురు పాల్గొన్నారు.

# నెల రోజుల్లో బకింగ్ హాం కెనాల్ బ్రిడ్జీ పనులను పూర్తి చేస్తాం

**రూ.2 కోట్ల 75లక్షలతో బీచ్ వరకు సింగిల్ రోడ్ నిర్మాణానికి శంఖుస్థాపన – శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలినేని**



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : ఒంగోలు, కొత్తపట్నం రహదారి మార్గంలో 14/400 నుండి 17/700 వరకు రెండు కోట్ల 75 లక్షల రూపాయలతో మండల రెవెన్యూ కాంప్లెక్స్ నుండి బీచ్ వరకు సింగిల్ రోడ్ నిర్మాణానికి మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. బుధవారం ఉదయం 10 గంటలకు మండల రెవెన్యూ కాంప్లెక్స్ ఎదురు ఆర్ అండ్ బి రోడ్డు వద్ద శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సుమారు 3.3 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం జరుగుతుంది. అందులో కొత్తపట్నంలో 500 మీటర్లు పల్లె పాలెంలో 250 మీటర్లు చొప్పున 750 మీటర్లు సీసీ రోడ్డు నిర్మిస్తారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు మండల పరిషత్ అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి అధ్యక్షత వహించారు. సందర్భంగా బాలినేని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ నెల కల్లా పూర్తి చేస్తామన్నారు. 20 కోట్ల రూపాయలతో విద్యుత్ కండక్టర్ ని మార్చమన్నారు. వైసీపీ అధికారంలో వచ్చిన తర్వాత 40 లక్షలు సొంత నిధులు వెచ్చించి మెటీరియల్ తొలగించడం జరిగిందన్నారు. ఈ విషయం అధికారులకు కూడా తెలుసు అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో చర్చించి రెండు కోట్ల రూపాయలు అదనంగా మంజూరు చేయించి నెల రోజుల్లో బకింగ్ హాం కెనాల్ బ్రిడ్జిపై రాకపోకలు అధికారికంగా పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. 32 ఎస్‌హెచ్‌జి గ్రూపులకు మూడు కోట్ల పదిలక్షలు చెక్కును పంపిణీ చేశారు. కొత్తపట్నం బాలికల సమీకృత వసతి సముదాయంలో మంచినీళ్లు రావడంలేదని ఉన్న బోర్లు నీళ్లు రాక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వార్డెన్ అరుణకుమారి ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకుని వచ్చారు. స్పందించిన ఎమ్మెల్యే ఎంపీపీ అంజిరెడ్డికి వారం రోజుల్లో పైప్ లైన్ వేసి నీళ్లు అందే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ అడ్వైజర్ బోర్డు చైర్మన్ ఆళ్ల రవీంద్రారెడ్డి, ఆర్‌అండ్‌బిఎస్ ఈ దేవానందం, ఈఈ గోపీనాథ్, డిఈ అరుణ కుమారి, ఏఈ శ్రీకాంత్, తాసిల్దార్ రమణారావు, పిఆర్‌డి ఈ శివరామకృష్ణ, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# నెలాఖరులోపు ఓటర్ల జాబితా సవరణను పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ –**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన క్లెయిమ్స్ అన్నీ ఈ నెలాఖరులోగా క్లియర్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్లో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన పురోగతిని వారికి ఈ సందర్భంగా వివరించారు. మరో 90 వేలకు పైగా క్లెయిమ్స్ పెండింగ్లో ఉన్నట్లు ఆయన చెప్పారు. ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా వీటిని పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. దీని కోసం ప్రత్యేక కార్యాచరణను కూడా రూపొందించినట్లు చెప్పారు. నియోజకవర్గ స్థాయిలో బి.ఎల్.ఓలు, సూపర్వైజర్లకు ప్రత్యేక అవగాహన కూడా కల్పిస్తున్నామని ఆయన అన్నారు. రాజకీయ పార్టీలు కూడా బి.ఎల్.ఏలను కచ్చితంగా నియమించుకొని బి.ఎల్.ఓలకు సహకరించేలా చూడాలని ఆయన కోరారు.

ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి దామరాజు క్రాంతి కుమార్, టిడిపి నుంచి కాలేషా బేగ్, స్వరూప్, కాంగ్రెస్ నుంచి రసూల్, బిజెపి నుంచి గుర్రం సత్యం, బిఎస్‌పి నుంచి ఎర్రయ్య, జిల్లా ఎన్నికల భాగా పర్యవేక్షకులు శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బాబు షూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీపై అవగాహన



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండలంలోని సంతమాగులూరు అడ్డ రోడ్డులో గల స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అతిథి గృహంలో టిడిపి పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు నిర్వహించాయి. గ్రామస్థాయిలోని బూత్ లెవెల్‌లో కొత్త ఓట్ల లిస్ట్ పై దృష్టి సారించాలని పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బాపట్ల పార్లమెంట్ టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు అన్నారు ఓట్ల తొలగింపు కొత్తగా చేర్చిన ఓట్లపై మెలకువగా ఉండాలని టిడిపి నాయకులు చేవూరి వాసిరెడ్డి అన్నారు. క్లస్టర్ ఇన్చార్జిలు కార్యకర్తలు టిడిపి మేనిఫెస్టో నీ ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల టిడిపి అధ్యక్షులు క్లస్టర్ ఇన్చార్జులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# భైరవకోనలో కార్తీకమాస ప్రారంభపూజలు

## పూజలలో ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దు రమణారెడ్డి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో మంగళవారం కార్తీకమాసం ప్రారంభం సందర్భంగా భక్తులు పర్యాటకులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ఉదయం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైరవేశ్వరస్వామి, నగరేశ్వరస్వామి ఇతర శివలింగాలను పూజించి పంచామృత అభిషేకం నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరించి కుంకుమార్చన విశేషపూజలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ సిద్దు రమణారెడ్డి, పలువురు భక్తులు పాల్గొని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా భక్తులకు పర్యాటకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇఓ నర్రానారాయణరెడ్డి, చైర్మన్ సిద్దురమణారెడ్డి అన్నివసతులు కల్పించారు. అదేవిధంగా కార్తీకమాసం సందర్భంగా స్థానిక జలపాతం వద్ద దేవస్థానం పరిసరాలలో దాతల సహకారంతో చైర్మన్ సిద్దురమణారెడ్డి సిద్దు వెంకటరెడ్డి అధ్వర్యంలో ఆధునీకరణ పనులు చేపట్టి భక్తులు పర్యాటకులకు ఆహ్లాదకరంగా ఉండేవిధంగా అందంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా కార్తీకమాసం సందర్భంగా పలువురు మహిళలు దేవస్థానం ఆవరణలో కార్తీకదీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమాల్లో చైర్మన్ రమణారెడ్డి, ట్రస్టుబోర్డు సభ్యులు, అర్చకులు, భక్తులు పర్యాటకులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# సంక్షేమం జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం



కందుకూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో పట్టణంలోని కోటారెడ్డినగర్, గోకరాజుపాలెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందజేస్ను సంక్షేమాన్ని వివరించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జె.సి.ఎస్ కోఆర్డినేటర్ ముప్పవరపు కిషోర్, పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, సచివాలయ కన్వీనర్లు షేక్ రహీమ్, దేవిశెట్టి రాజేష్, దండే రమేష్ మరియు వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం



## 13వ వార్డులో బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీలో టిడిపి ఇన్‌చార్జ్ నాగేశ్వరరావు

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని 13వ వార్డు బండపాలెం, ఆనందపురం రోడ్డు ప్రాంతంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం టిడిపి కందుకూరు నియోజవకర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు ఇంటింటికి వెళ్లి మినీ మ్యానిఫెస్టోద్వారా టిడిపి అమలు చేసే పథకాలను ప్రజలకు వివరించారు. ఆడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళ ఖాతాలో నెలకు 1500 రూపాయలు జమ చేయడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం కింద ప్రతి ఇంట్లో చదివే పిల్లలందరికీ, ఒక్కొక్కరికి ఏడాది 15 వేల రూపాయలు, ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచిత పంపిణీ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, యువత కోసం 15 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయడంతో పాటు ప్రతినెల 3 వేల రూపాయలు చొప్పున నిరుద్యోగ భృతి చెల్లించడం జరుగుతుందన్నారు. అన్నదాతలకు ప్రతి ఏటా 20 వేల రూపాయల ఆర్థిక సహాయం పేదలు ఆర్థికంగా ఎదిగేలా పూర్ టు రిచ్ పథకం అమలు చేయడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ పథకాలన్నీ ఎలాంటి నిబంధనలు లేకుండా చంద్రబాబు నాయుడు కచ్చితంగా అమలు చేస్తారని వివరిస్తూ, స్థానికులకు షూరిటీ బాండ్లను నాగేశ్వరరావు అందించారు. రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన జగన్మోహన్ రెడ్డిని ఓడించాలంటే, తెలుగుదేశం పార్టీకి సహకరించాలని నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

రాబోయే ఎన్నికల్లో కందుకూరులో తనను ఆశీర్వదించాలని నాగేశ్వరరావు కోరారు. టిడిపి నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# పేదల ఆర్థికంగా స్థిరపడాలంటే జగనన్న సీఎం కావాలి

రేపల్లె, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అంటే వాలంటీర్ వ్యవస్థ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ముంగిటకే పరిపాలన తీసుకొచ్చిన జగనన్న మరోసారి ముఖ్యమంత్రి కావాలి అని పట్టణ వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు బుధవారం స్థానిక 12 13 వార్డుల్లో ఏర్పాటు చేసిన రాష్ట్రానికి జగనన్న సీఎం కావాలి కార్యక్రమంలో పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులను ఆదుకుంటూ వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశారని పారిశ్రామిక రంగాలలో ఉపాధి కల్పన సంక్షేమ సాధికారతలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ ల అభివృద్ధిని సాధించినందుకు అన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కట్ట



మంగ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సీఎం గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తను ఇచ్చిన వాగ్దానాలను 99.5% పూర్తి చేయడమే కాకుండా తను చెప్పని ఎన్నో పథకాలను అమలు చేసి ప్రజల హృదయాలలో నిలిచారని తెలిపారు. వైస్ చైర్మన్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ నేడు పేదలకు సకాలంలో వైద్యం అందుతుందంటే జగనన్న అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ 108బీ 104 వంటి సేవలు వైయస్సార్ పెన్షన్ పెంపు జగనన్న గోరుముద్ద వైయస్సార్ లా నేస్తం ఆర్టీసీని గవర్నమెంట్‌లో విలీనం చేయడం వైయస్సార్ వాహన మిత్ర వైయస్సార్ నేతన్న నేస్తం గడపగడపకు మన ప్రభుత్వం అన్నారు. రాష్ట్ర వన్య కుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చెన్ను లక్ష్మణరావు రావు (ఎల్.జి)మాట్లాడుతూ జగనన్న సురక్ష జగనన్న ఆరోగ్య సురక్ష అమ్మ ఒడి విద్యా కానుక నాడు నేడు కార్యక్రమాల్లో స్కూల్స్ అభివృద్ధి చేయటం వంటి కార్యక్రమాలను ప్రజలు ఎప్పటికీ మరువలేరని అందుకే జగనన్నే ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రి కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కొమ్మూరు వీరబ్రహ్మేంద్రస్వామి,కౌన్సిలర్‌లు మీసాల మణిశ్రీ శ్రీనివాసరావు, ఉల్లంగుంట నాగలక్ష్మి, బేతపూడి కోటేశ్వర రావు, పాండు రంగారావు, కరిముల్లా, నాయ కులు ఐనాల సాంబశివరావు, మున్సిపల్ కమిషనర్ విజయ సారధి, కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించకుండా చర్యలు తీసుకోండి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: సెంటర్లోని అంబేద్కర్ విగ్రహాన్ని ప్రస్తుతమున్న స్థానంలోని కొనసాగించాలి అని కలెక్టర్ రంజిత్ బాషా కు ప్రజాసంఘాల అర్జీ అందించారు. బుధవారం చెరుకుపల్లిలో ఆర్య వైశ్య కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసినటువంటి జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా పాల్గొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అక్కడ నుండి తొలగించకుండా చర్యలు తీసుకోవాలని జై భీమ్ యాక్సెస్ జస్టిస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు గురిందపల్లి సిద్ధార్థ, జై భీమ్ భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు న్యాయవాది దోవా రమేష్ రాంజీ లు కలెక్టర్ రంజిత్ భాష కు విజ్ఞప్తి చేశారు. చెరుకుపల్లి గ్రామం నుండి నేషనల్ హైవేను నిర్మించుచున్న హైవే అధికారులు అనేక అవినీతి అక్రమములకు పాల్పడి అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించుటకు చేస్తున్న ప్రయత్నాలు అధికారుల నిరంకుశ వైఖరిపై హైకోర్టును ఆశ్రయించగా శ్రీయుత న్యాయస్థానం వారు బాపట్ల జిల్లా కలెక్టర్ ప్రజాభిప్రాయం సేకరించాలని అప్పటివరకు విగ్రహాన్ని తొలగించరాదని స్టే ఉత్తర్వులు ఇచ్చి యున్నారని, సుప్రీం కోర్టు ఉత్తర్వులను అనుసరించి విగ్రహ తొలగింపు



ప్రయత్నాలను విరమించుకోవాలని కోరారు. అంబేద్కర్ విగ్రహంపై హైకోర్టు ఉత్తర్వులను అనుసరించి రేపల్లె ఆర్డిఓ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశామని ఆర్డిఓ తో సమగ్రంగా చర్చించాలని ప్రజాసంఘాల నాయకులకు కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో చెరుకుపల్లి మండల ఉపాధ్యక్షులు కావూరు ఎంపిటిసి సుబ్బయ్య దళిత నాయకులు జాలాది బుజ్జి చిట్టాకుల క్రాంతికుమార్ లాజరు సురేష్ గుండాల కాంతారావు బడుగు ప్రభాకర్ రావు త్యాగయ్య చాకు తదితరులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన, డిబేట్

తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక శాఖ గ్రంథాలయంలో గ్రంథ పాలకుడు పి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థిని, విద్యార్థులకు పుస్తక ప్రదర్శన, డిబేట్ లాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయులు పి.కోటి మోహన్, సంజీవరావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటి మోహన్ మాట్లాడుతూ గ్రంథాలయంలో అనేక రకాల పుస్తకాలు, మాక్సిన్లు, కాంపిటీషన్ బుక్స్, గ్రూపుకు సంబంధించిన బుక్స్, అనేక రకాల పుస్తకాలు ఉన్నాయ న్నారు. దీంతో విద్యార్థులు గ్రంథ పఠనం చేసినందువలన జ్ఞానాన్నిపొందవచ్చునని వివరించడం జరిగినది. ఆర్.సంజీవ రావు మాట్లాడుతూ గ్రంథాలయంలో విద్యార్థి, విద్యార్థులకు డ్రగ్స్ , మాదకద్రవ్యాలను వాడటం వల్ల మానవుని భవిష్యత్తు ఎలా దెబ్బ తింటుందో వివరించారు. అనంతరం గ్రంథాలయంలో, గ్రంథాలయాలు వాటి ఉపయోగాలు మీద డిబేట్ నిర్వహించడం జరిగినది. ఈ డిబేట్ నిర్వహణకు కోటి మోహన్, మల్లికార్జున రావు, ఉపాధ్యాయులు పాల్గొని డిబేట్



నిర్వహించడం జరిగినది. ఈ డిబేట్‌కు విద్యార్థిని, విద్యార్థులు సుమారు70 మంది పాల్గొన్నారు. 16వ తేదీన గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన ఉంటాయని ఈ కార్యక్రమంలో కూడా విద్యార్థిని విద్యార్థులకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పాఠశాల ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థిని విద్యార్థులకు, గ్రామ ప్రజలకు గ్రంథ పాలకుడు పివి సుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఓటు హక్కు వినుయోగించుకోండి: ఆర్డీఓ హీలా షారున్

నగరం, మేజర్‌న్యూస్ : ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని, దేశ, రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేందుకు ఈ ఓటు ఎంతో ఉపయోగపడుతుందని రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి హీలా షారున్ అన్నారు. బుధవారం స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో ఓటు యొక్క ప్రాముఖ్యత, వినియోగంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆర్డీఓ హీలా షారున్ మాట్లాడుతూ ఓటుతోనే పాలకులను ఎన్నుకునే హక్కు రాజ్యాంగం కల్పించిందని, దీన్ని సద్వినియోగం చేసుకుంటేనే సార్థకత ఉంటుందన్నారు. మండల తహాశీల్దారు ఎం. ప్రమీల, డిప్యూటీ తహాశీల్దారు ఎం. శ్రీనివాసరావులు మాట్లాడుతూ



రేపటి భావి పౌరులే విద్యార్థులని, ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలం టూ ఓటును ఎలా నమోదు చేసికోవాలి, ఓటు నమోదుకు అవసరమైన నిర్ణీత వయస్సు, వినియోగం, కలిగే ప్రయోజనాలు వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ మాట్లాడుతూ డబ్బుకు, మందుకు అత్యున్నతమైన ఓటు ఓటును అమ్ముకోకుండా బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఎన్నుకోవటంలో యువత ప్రముఖ పాత్ర వహించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పూషడపు వెంకటనారాయణ, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల ప్రదర్శనబోర్డు ఆవిష్కరణ

**- మండలంలో ప్రజా స్పందన కరువైనా 'వై ఎపి నీడ్ జగన్' కార్యక్రమం**



సిఎస్ పురం,మేజర్ న్యూస్: రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ సంక్షేమపథకాలను వివరిస్తూ ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి కార్యక్రమం బుధవారం మండలంలోని నల్లమడుగుల సచివాలయం పరిధిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా నాయకులు అధికారులు సచివాలయం పరిధిలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసీపి ప్రభుత్వం గతనాలుగున్నర సంవత్సరాల పాలనలో వివిధ సంక్షేమ పథకాలద్వారా లబ్దిపొందిన లబ్దిదారుల వివరాలు వచ్చిన ఆర్థికసంక్షేమం ప్రదర్శన బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం లక్ష్యంగా రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతికుటుంబానికి కులమతవర్గ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. అనంతరం సంక్షేమ పథకాల వలన సచివాలయం పరిధిలో చింతపూడు, కంభంపాడు గ్రామపంచాయితీ లబ్దిదారులకు సంక్షేమ పథకాల ఆర్థికసాయం గురించి అధికారులు వివరించారు. మండలంలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాలకు మొక్కుబడిగా నాయకులు అధికారులు హాజరవడం ప్రజాస్పందన లేకపోవడం కేవలం అతికొద్దిమంది మాత్రమే హాజరవడం గమనార్హం. ఈ కార్యక్రమంలో యంపిడిఓ సీహెచ్ రామచంద్రరావు, మండల పరిషత్ ఇఓపిఆర్డి సుందర రామయ్య, నల్లమడుగుల సర్పంచ్ యస్. రాజమ్మ ఆంథోనీ, నాయకులు బి.వెంకటయ్య, బి.తిరుపతిరెడ్డి, షేక్ హుస్సేన్, బి.బ్రహ్మారెడ్డి, పంచాయితీ కార్యదర్శి జి.మహేష్, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గిరిజన స్వాతంత్ర సమరయోధుల చిత్రపటాలకి పూలమాలలు



అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని భీమరాయుని చెరువు గ్రామంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల నందు గిరిజన స్వాతంత్ర సమరయోధులు కుడుముల పెద్ద బయన్న, మండ్ల హనుమంతప్ప చిత్రపటానికి అర్ధవీడు మండల ఎంఈఓ-1 అబ్దుల్ సత్తార్ పూలమాలలు వేసి జన జాతీయ గౌరవ దివాస్‌ను నిర్వహించి ఘనంగా నివాళిని అర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే.రామయ్య, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం, బీబీ ఫాతిమా, ఎల్పి తెలుగు, సిఆర్‌పి అర్జున్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## 18న బాపట్లలో బీసి కులాల అఖిలపక్ష సమావేశం



మార్టూరు, మేజర్‌న్యూస్: ఈ నెల18 శనివారం బాపట్ల ఏఎంఎస్ ఆర్ కళ్యాణ మండపంలో బీసీ కులాల అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతుంది అని పర్చూరు నియోజకవర్గ రజక సంఘ అధ్యక్షులు పోలూరి సింగయ్య తెలిపారు. ఈ సమావేశంలో రజకులకు జరుగుతున్న అన్యాయాలపైన, రావాల్సిన హక్కుల గురించి చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. పర్చూరు నియోజకవర్గంలోనే రజక సభ్యులు, నాయకులు, కుల సంఘ నాయకులు పార్టీలకు అతీతంగా హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## ఎంపీపీ ఎన్నికకు అందరూ సహకరించండి



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: గురువారం జరగనున్న పుల్లలచెరువు ఎంపిపి ఎన్నిక సందర్భంగా యర్రగొండపాలెంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఎంపిటిసి సభ్యులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వైసీపీ తరపున ఎంపిపి అభ్యర్థిగా కందుల వెంకటయ్యను ఎంపిక చేసి పార్టీ బి-ఫారం అందజేశారు సభ్యులంతా పార్టీ నిబంధనలకు లోబడేలా విప్ జారీ చేసే అధికారాన్ని మల్లపాలెం ఎంపిటిసి లింగంగుంట్ల రాములకు ఇస్తూ రాష్ట్ర పార్టీ జనరల్ సెక్రటరీ లేళ్ళ అప్పిరెడ్డి నుంచి అందిన నకలును మంత్రి సురేష్ రాములుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బి.వి.సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి మోర్తాల సుబ్బారెడ్డి, ఎంద్రపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప మాలదారులకు అన్నదానం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఎండ్లూరులో బుదవారం అంకమ్మ తల్లి ఆలయంలో ఎండ్లూరు ఉపసర్పంచ్ కుంచాల వెంకట మారుతి దేవి అంజయ్య దంపతులు ఆధ్వర్యంలో కార్తీక మాసంలో భాగంగా మాలలు ధరించిన స్వాములకు అన్నదాన వేడుకలను ప్రారంభించారు. మొదటి రోజున అయ్యప్ప, శివ తదితర మాలలు ధరించిన 90 మంది స్వాములు బిక్షలో పాల్గొన్నట్లు దాత కుంచాల అంజయ్య తెలిపారు.

# మండలంలో అభివృద్ధి సంక్షేమం ముందంజ: ఎమ్మెల్యే



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలో టిడిపి పాలన కన్నా వైసీపీ పాలనలో అభివృద్ధి సంక్షేమం ముందంజలో ఉన్నట్లు సంతనూతలపాడు శాసనసభ్యులు టిజెఆర్ సుధాకర్ బాబు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి అనంతరం ప్రసంగించారు. ఈ సమావేశానికి ఎంపీపీ బి.విజయ అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో పార్టీలకతీతంగా అర్హులైన లబ్ధిదారులు అందరికీ ప్రత్యక్షంగా సంక్షేమ పథకాలు నగదు బదిలీ జరిగినట్లు ఎమ్మెల్యే సుధాకర్ బాబు తెలిపారు. టిడిపి పాలనలో జన్మభూమి కమిటీలదే రాజ్యంగా మారిందని ఆయన ఆరోపించారు. గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమం రెండు ముందుంజలో ఉన్నాయన్నారు. మండలంలో మృతి చెందిన వారి ఓటర్లను, ఒక్కొక్కరికి రెండు కేంద్రాలలో ఓట్లు ఉంటే వాటిని తొలగింపుకు తగు చర్యలు చేపట్టలేదని ఎమ్మెల్యే సుధాకర్ బాబు ఈ సందర్భంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగమూరు గ్రామంలో మృతి చెందిన వారు ఓట్లను తొలగించలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో మృతి చెందిన వారి ఓట్లను ఓటర్ లిస్టులో రెండు కేంద్రాలలో ఒకే వ్యక్తికి ఓట్లు ఉంటే తొలగించి ఒక్క ఓటును మాత్రమే కొనసాగించాలని సుధాకర్ బాబు వెల్లడించారు. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15 కోట్ల 15 లక్షల 34వేల తొమ్మిది వందల రూపాయల బడ్జెట్ అంచనాలను సమావేశంలో ఎంపీపీ విజయ అధ్యక్షతన ఆమోదించారు. ఈ సందర్భంగా ఇందుకు చెందిన 15 కోట్ల 15 లక్షల 22 వేల తొమ్మిది వందల రూపాయలు వ్యయం కాగా 12 వేల రూపాయల మిగులు బడ్జెట్ ను ఆమోదించారు. 40 శాతం రాయితీపై 2, 800 క్వింటాల శనగా విత్తనాలను రైతులకు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి పి. పావని తమ ప్రసంగంలో పేర్కొన్నారు. రైతులు నేటి సీజన్‌లో శనగ, అలసంద, పొగాకు పంటలను సాగు చేసుకోవాలని వ్యవసాయ శాఖ ఆమె వెల్లడించారు. మండలాభివృద్ధికి సహకరించిన అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలకు టీజేఆర్ సుధాకర్ బాబు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి ఎంపీపీ బి.విజయ, జడ్పిటిసి దుంపా రవణలు ధన్యవాదాలు తెలిపారు. ఎంపీడీవో కే.రాఘవేంద్ర సమావేశంలో బడ్జెట్ ను ప్రవేశపెట్టగా సభ్యులు అనుమతించారు. వైద్య వ్యవసాయ విద్యాశాఖ పశువైద్యశాఖ తదితర రంగాలపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్తు ఏవో డి.ఎస్.వి ప్రసాద్, ఏఈలు వాలి బాబు, వెంకటస్వామి, మెడికల్ ఆఫీసర్లు నాగరాజు, వెంకారెడ్డి, చంద్రమౌలేశ్వర్, మహిళా ప్రాంగణ మేనేజర్ వై.అంజమ్మ, ఏపిఎం సుధాకర్ రావు, ఎపిఓ వాసంతి, విద్యుత్ సబ్ ఇంజనీర్ ప్రియదర్శిని, వైద్య,పశు వైద్యాధికారి ప్రతాపరెడ్డి, వైస్ ఎంపీపీలు టి.రాగమ్మ, ఎం.సులోచన, ఎంపీటీసీలు కే.సుబ్బారావు, వెంకటేశ్వరరావు, టి.సుజాత, వెంకట కృష్ణారెడ్డి, ఎల్.నాగేశ్వరరావు, సర్పంచులు జే.గౌతమి, ఆలూరి సుశీల, ఓ.బలరామిరెడ్డి, దర్శి నాగమణి, ఎం.పుల్లయ్య, డి.రమణ, బి.శైలజ, విజయలక్ష్మి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఓట్ల నమోదులో అక్రమాలకు తావు లేకుండా చర్యలు

**- ఎమ్మార్వో రవీంద్రనాథ్ రెడ్డి**



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం నందు మండల రెవెన్యూ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి అధ్యక్షతన ఓటర్ వెరిఫికేషన్‌పై అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఓటు నమోదులో ఎటువంటి అక్రమాలకు తావు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మార్వో తెలిపారు. జీరో (0)ఇంటి నెంబర్‌తో ఉన్న ఓట్లను వెరిఫికేషన్ చేసామని తెలిపారు ఆన్లైన్ ద్వారా ఓటు నమోదు చేసుకోవడంలో అవగాహన లేక ఈ విధంగా ఓటు నమోదు చేసుకున్నారని తెలిపారు. వాటన్నింటినీ క్రమబ ద్ధీకరించామన్నారు. అలాగే డిసెంబర్ 6 వరకు ఓటు నమోదు కార్యక్రమం ఉంటుందని 18 సం.నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా చూడాలని ఆయ న కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ, టిడిపి, జనసేన, కాం గ్రెస్, బిఎస్పీ, ఆప్, సిపిఐ, తదితర పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## రామన్నపేట-2లో 'వై ఎపి నీడ్ జగన్'



వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి మరియు చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు ఆదేశాల మేరకు వేటపాలెం మండలం రామన్నపేట-2 సచివాలయం పరిధిలో బుధవారం 'ఆంధ్రప్రదేశ్‌కి జగనన్న ఎందుకు కావాలంటే' అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్టంలో జరుగుతున్న అభివృద్ధిమరియు సంక్షేమం గురించి తెలుపుతూ జగన్ లాంటి ముఖ్యమంత్రి కావాలంటే, రాష్ట్రము అభివృద్ధి జరగాలంటే జగన్‌ను గెలిపించి ముఖ్యమంత్రిగా నిలుపుకోవాల్సిన భాధ్యత మనపై ఉందని పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం ఇంచార్జ్ ఎంపీడీవో రాజ్యలక్ష్మి, సర్పంచ్ కందేటి రమణ,ఉప సర్పంచ్ దంతం వెంకటసుబ్బారావు, వేటపా లెం మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, ఆర్‌బికే చైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పులి వెంకటేశ్వర్లు, జేసీఎస్ మండల ఇన్చార్జ్ లేళ్ల శ్రీధర్, మండల మహిళా అధ్యక్షురా లు సీతామహాలక్ష్మి, ఖాదర్, ఆవుల అశోక్, దంత హనుమంతు, పృధ్వీ చంద్ర మోహన్, నంగు ప్రభాకరరెడ్డి, పిట్టు హనుమంతరావు, బంతా శ్రీను, యారాసు శ్యామ్, సజ్జ చంద్ర, వేటగారి సంజీవరావు, కలీల్, మండల వ్యవసాయాధికారి ఐ.కాశీ విశ్వనాథ్, సచివాలయం కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## కేతగుడిపాడులో 'వై ఎపి నీడ్ జగన్'



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కేతగుడిపి గ్రామంలో గ్రామ సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే విశిష్టమైన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా కేతగుడిపి గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన జగనన్న సంక్షేమ అభివృద్ధి పథకాల శిలాఫలకాన్ని ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచి దూదేకుల పెద్ద మస్తాన్ మాట్లాడుతూ ఈ నాలుగున్నర ఏళ్లలో పరిపాలనా సంస్కరణలు, వినూత్న కార్యక్రమాల ద్వారా దేశమంతా ప్రశంసించేలా మన రాష్ట్రం సాధించిన పురోభివృద్ధిని సాధించిందన్నారు. అందరికీ క్షుణ్ణంగా తెలియుజెప్పేలా అలాగే గత సర్కారుకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య వ్యత్యాసాన్ని చాటి చెప్పేందుకు మన సీఎం వైయస్. జగన్ మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమానికి రూపకల్పన చేశారని పేర్కొన్నారు. జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పేందుకు 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి, మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే వై ఏపీ నీడ్స్ జగన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, మండల సచివాలయాల కన్వీనర్ కే.రామాంజనేయరెడ్డి, మండల రెండవ విద్యా శాఖ అధికారి అచ్యుత సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి పిన్నిక గోపికృష్ణ, వైసీపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు సూరెడ్డి రామసుబ్బారెడ్డి, పేరెంట్స్ కమిటీ చైర్మన్ చెవుల రమేష్ యాదవ్, బాబు, సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటరీలు, పలువురు ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో 2వ రోజు పుస్తక ప్రదర్శన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 14 తేదీ నుంచి జరుగుమల్లిలో ఉన్న గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. బుధవారం రెండవ రోజున పుస్తక ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ-2 డోలా శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థి విద్యార్థులకు పలు సలహాలు, సూచనలు ఇస్తూ గ్రంథాలయంలో పలు పత్రికలు పుస్తకాలు దేశ చరిత్ర పుస్తకాలు ఉంటాయని ప్రతిరోజు ఉదయం పూట సాయంత్రం పూట గ్రంథాలయంకు పోవుటకు అలవాటు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అయితే గ్రంథాలయం అలవాటు పడటం వల్ల విద్యార్థి విద్యార్థులకు తెలివితేటలు జ్ఞానం పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. అయితే సినిమాలకు, టీవీలకు స్వస్తి చెప్పి పదవ తరగతి విద్యార్థులు ఇప్పటినుంచే గ్రంథాలయానికి అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నట్టు గ్రంథాలయ పాలకురాలు ఏ.లక్ష్మీనరసమ్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

## అర్హులైన దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో ఐదు మండలాలలోని వికలాంగ సోదరీ,సోదరీమణులకు తెలియజేయడం ఈనెల 17వ తేదీ శుక్రవారం నాడు ఉదయం 9 గం. లకు అంబేద్కర్ ఆర్టిటోరియం యర్రగొం డపాలెం నందు దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వం ఎఎల్‌య ంసిఓ సంస్థ ద్వారా ఉపకరణాల ఎస్ఎస్‌మెంట్ జరుగుతుంది. ఈ క్యాంప్ నందు వీల్ చైర్, ట్రైసైకిల్, వినికిడి యంత్రాలు, బ్యాటరీ ఆపరేటర్ ట్రై సైకిల్, చంక కర్రలు, అంధులకు చేతి కర్రలు, శ్రవణ యంత్రములు ఉచితంగా ఇవ్వబడును. ఐదు మండాలలోని అన్ని గ్రామాలలో దివ్యాంగులపై తెలిపిన ఉపకరణాలు కావలసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి యర్రగొండపాలెం నియోజక వర్గ అధ్యక్షులు పోలేపల్లి పెద్ద పాలంకయ్య తెలియ జేశారు. పూర్తి వివరాలకు ఫోన్ నెం: 8106302497ను సంప్రదించాలన్నారు.

## విద్యార్థినీలకు దిశా యాప్‌పై అవగాహన



ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక డిఎస్ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో బుధవారం దిశ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న ఎస్ఐ ఫాతిమా దాని ప్రాముఖ్యతను వివరించి ప్రతి ఒక్క విద్యార్థిని చేత దిశ యాప్ వారి సెల్ ఫోన్‌లో డౌన్లోడ్ చేయించారు. దానిని ఎలా పని చేయించాలో వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.కళ్యాణ్ ఈ యాప్‌ను కష్ట సమయంలో ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమం ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.ఇందిరా, సిహెచ్ శ్రీనివాసులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## పి.ఆర్.అధికారి నిర్లక్ష్యంపై భూమిరెడ్డి అసహనం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రభుత్వ భవనాలు పూర్తిచేసి పంచాయితీరాజ్ శాఖ వారికి అప్పగించి నెలలుగడుస్తున్నా మండల పంచాయితీ రాజ్ జెఇ రామకృష్ణ నిర్లక్ష్యంగా యం. బుక్ చేయకుండా బిల్లులు మంజూరుకు ఆటంకాలు సృష్టిస్తున్నారని పిఆర్ జెఇపై ఉన్నతాదికారులు చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి ప్రకటనలో కోరారు. వివరాలకు మండలంలోని అయ్యలూరి వారిపల్లె పంచాయితీ భవన నిర్మాణం పూర్తి చేసి ఆరునెలలు అయినప్పటికీ ఇంతవరకు యం.బుక్ చేయకుండా అడిగితే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని అంతేకాకుండా మండలంలోని రేగులచెలక సచివాలయం భవనం పూర్తిచేసినా బిల్లుల మంజూరుకు చర్యలు తీసుకోలేదని వైస్ యంపిపి తెలిపారు. అదేవిధంగా ఇటీవల గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా అయ్యలూరివారిపల్లె పంచాయితీ పనులకు సంభందించి టెండర్ ప్రకటిస్తే తెలియజేయక పోవడంతో టెండర్ రద్దయినట్లు విధులపట్ల అధికారి నిర్లక్ష్యవైఖరి అర్థమవుతున్నట్లు గతంలో 2022వ సంవత్సరంలో మండలంలో పలుగ్రామాలలో చేయనిపనులకు అక్రమంగా బిల్లులు మంజూరు చేయించారని ఉన్నతాధికారులు విచారించాలని భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి అన్నారు. ఇదేవిషయంపై పిఆర్ జెఇ రామకృష్ణను వివరణ కోరగా అయ్యలూరివారిపల్లె పంచాయితీ భవనంకు సంభందించి బిల్లులు చెల్లింపులు జరిగినట్లు కేవలం నాణ్యతబిల్లు మాత్రమే ఆగినట్లు గడపగడపకు మన ప్రభుత్వం నిధులకు సంబంధించి టెండర్ పంచాయితీరాజ్ అధికారులు సంభందిత వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు 15రోజుల తరువాత టెండర్ వెబ్ సైట్ నందు రద్దయినట్లు తనకెటువంటి సంబంధం లేదని ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం టెండర్ రద్దు జరిగినట్లు పి.ఆర్.జెఇ తెలిపారు.

## క్విస్‌లో డిజైన్ యువర్ స్మైల్, మెగా దంత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ కాలేజీ ఆఫ్ ఫార్మసీ డిపార్ట్మెంట్ అఫ్ ఫార్మసీ ప్రాక్టీస్, ఏన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డిజైన్ యువర్ స్మైల్ ఉచిత దంత వైద్య పరీక్షలు విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించారని సూర్య కళ్యాణ్ చక్రవర్తి, వైస్ ప్రెసిడెంట్ డా.గాయత్రీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కె మల్టీ స్పెషాలిటీ దంత వైద్యశాల, ఇంప్లాంట్ సెంటర్ వారి సహకారంతో బీ.ఫార్మసీ, డాక్టర్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థిని విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు, దంతాల పరిశుభ్రత, దంతాలకు వచ్చే వ్యాధులు, వాటి నివారణ, నిర్మూలనపై అవగాహనా నిర్వహించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.దక్షిణామూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ పి.సురేఖ, ఫార్మసీ అధ్యాపకులు భార్గవి, రామచంద్ర రెడ్డి డా.కావ్య, డా.రేవతి తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పథకాలను కార్మికులు వినియోగించుకోవాలి

కందుకూరు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పథకాలు కార్మికులకు అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని కందుకూరు అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సుజాత అన్నారు. ఏఐటీయూసీ అనుబంధ స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో బుధవారం సీనియర్ పెయింటర్స్‌కి అభినందన సభ జరిగింది. ఈ అభినందన సభకు స్కందపురి పెయింట్ వర్కర్స్ అధ్యక్షులు జమ్మలమడుగు రవి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏఎల్ఓ సుజాత మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టాయని తెలిపారు. కార్మికులు ఏ సమస్య ఉన్న కార్మిక శాఖ కార్యాలయానికి నేరుగా రావచ్చని అన్నారు. యూనియన్ అధ్యక్షులు జమ్మలమడుగు రవి మాట్లాడుతూ అసంఘటితంగా ఉన్న కార్మికులు ఏఐటియూసీ నాయకత్వాన యూనియన్ ఏర్పాటు చేసుకొని సమైక్యంగా సమస్యలు పరిష్కరించుకుంటామని అన్నారు. సమావేశం అనంతరం సీనియర్ పెయింట్ వర్కర్స్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు పి. బాలకోటయ్య, కార్యదర్శి వై. ఆనందమోహన్, స్కందపురి పెయింట్ వర్కర్స్ యూనియన్ నాయకులు బిట్రా శ్రీను, జొన్నాదుల మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మా భూములను కబ్జాల నుండి కాపాడండి

### - జిల్లా కలెక్టర్‌కు మండువారిపాలెం రైతుల వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాకు సంబంధించిన భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్‌ను మండువారిపాలెం రైతులు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి వినతి రూపంలో సమస్యను వివరించారు. తమకు చెందిన భూములను కాజేసేందుకు నకిలీ డాక్యుమెంట్లు తయారు చేసి ఒంగోలు మేయర్ గంగాడ సుజాత భర్త కాజేయాలని ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తమ పూర్వీకుల నుండి వారసత్వంగా వచ్చిన భూములను ప్రస్తుతం తాము సాగు చేసుకుంటున్నాము. ఆ భూములను సంబంధించి 14 ఎకరాలను మంచర్ల వెంకట శ్రీనివాసరావు అనే అద్దంకి ప్రాంతానికి చెందిన వ్యక్తి గుంటూరు ప్రభుదాస్, గాలి అనురాధ్ పేర్లపై స్పెషల్ పవర్ ఆఫ్ అటార్నీ దస్తావేజును ఈ ఏడాది మార్చి 10వ తేదీన తయారు చేసి ఆ భూములపై హక్కులను అప్పజెప్పినట్లు కలెక్టర్‌కు వివరించారు. తమకు సంబంధించిన భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని కలెక్టర్‌కు రైతులు వినతి రూపంలో విజ్ఞప్తి చేశారు.

## పి.ఎం. విశ్వకర్మయోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి: నళినీదేవి

కందుకూరు, మేజర్‌న్యూస్: విశ్వ కర్ములు దేశ నిర్మాతలని అటువంటి విశ్వ కర్మలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరూ పి.ఎం. విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర మీడియా విభాగం ప్యానలిస్ట్, కందుకూరు నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి ఉన్నం నళినీదేవి విజ్ఞప్తి చేశారు. ఈ పథకం విశ్వకర్మ కుటుంబంలోని ఒక్క సభ్యునికి మాత్రమే వర్తిస్తుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, గతంలో పి.ఎం. ఇజిపి, పి.ఎం. స్వనిధి ముద్రా వంటి పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదన్నారు. అంతే కాకుండా లబ్ధిదారులు ఐదేళ్లలో స్వయం ఉపాధి తోబాటు, ఇతర వ్యాపారాల అభివృద్ధి కొరకు ఎలాంటి రుణ ఆధారిత పథకాలలో భాగంగా రుణాన్ని తీసుకొని ఉండరాదని నళినిదేవి పేర్కొన్నారు. ఈ పథకానికి కార్పెంటర్లు, పడవలు తయారుచేసేవారు, పనిముట్లు తయారు చేసే వారు, బ్లాక్స్మిత్ లు, సుత్తులు,టూల్ కిట్లు తయారు చేసే వారు, తాళాలు తయారు చేసేవారు, గోల్డ్ స్మిత్ లు, కుండలు తయారు చేసే వారు, శిల్పులు, చర్మ కారులు, తాపీ మేస్త్రీలు, బట్టలు,చాపలు,చీపుర్లు తయారు చేసే వారు, బొమ్మలు, ఆట వస్తువులు తయారు చేసే వారు, క్షురకులు, పూలు అల్లే వారు, రజకులు, టైలర్లు, చేపల వలలు తయారు చేసే వారు ఈ పథకానికి అర్హులుగా గుర్తింప బడినట్లు ఆమె తెలియ జేసారు. అర్హులైన విశ్వ కర్ములు అందరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని వారి కుటుంబాలలో ఆర్థిక పరమైన సుస్థిరతను పెంపొందించు కోవాలని నళిని దేవి విజ్ఞప్తి చేశారు. అర్హత వున్న వారు 91 85220 37395కు ఫోన్ చేసిపేరు నమోదు చేసుకోవాలన్నారు.

# బీసీలకు ఎన్ని సీట్లు కేటాయిస్తారో రాజకీయపార్టీలు ప్రకటించాలి

### బీసీ జనగణనను చేపట్టాలి

### 27న కందుకూరులో బీసీ సదస్సును విజయవంతం చేయాలి



కందుకూరు, మేజర్‌న్యూస్: దేశవ్యాప్తంగా బీసీ కులగణనను చేపట్టి దామాషా ప్రకారంబీసీలకు రావాల్సిన సదుపాయాలను అన్ని రాజకీయ పార్టీలు కల్పించాలని బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకునే విధానం సరికాదని కావున ఈనెల 27న కందుకూరులో జరిగే బీసీ సదస్సును విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర రావు,రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతి కుమార్ అన్నారు. బుధవారం కందుకూరులో ఈనెల 27వ తేదీన జరగబోవు బీసీసదస్సును విజయవంతం చేయాలని పిలుపునిస్తూ ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సోమరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనగణన వెంటనే నిర్వహించాలని, పార్లమెంటులో ఆమోదించబడిన మహిళా బిల్లులో ఓబిసి మహిళా వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైకాపా కార్పోరేషన్ ఏర్పాటు చేయడమే కాని నిధులు, విధులు లేకుండా నిర్వీర్యంచేసిందన్నారు. రాబోయే రోజుల్లో వైకాపా, టిడిపి బీసీలకు ఎన్ని సీట్లు కేటాయిస్తారో ప్రకటించాలని డిమాండ్‌చేశారు. బీసీలు అందరు ఐక్యతగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయకర్త బ్రహ్మశ్రీ గోనుగుంట బ్రహ్మానంద శర్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు విజయమ్మ, మాజీ వలేటివారిపాలెం మండల ఎంపీపీ బండారు మాధవి, నియోజకవర్గ మహిళ సుబ్బాయమ్మ, బీసీ నాయకులు షేక్ రఫీ, మహంకాళి భీమయ్య, పెరుగు నాగరాజు, ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ నాగరాజు, ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శి శివ బ్రహ్మచారి, చింతకుంట రమణమ్మ, రాష్ట్ర నాయకులు హనుమంతు , నెల్లూరు జిల్లా వాసు తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరిలో ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని ఆలూరి మల్టీస్పెషాల్టీ హాస్పిటల్‌లో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 350 మందికి పైగా ఉచిత వైద్య సేవలు పొందారు. ఉదయం 9 గంటలకు ప్రారంభం అయిన ఈ వైద్యశిబిరాన్ని వాత్సల్య హాస్పిటల్ ఛైర్మన్ డా ఎ.వి.సుందరరావు ప్రారంభించారు. ఇసిజి, రక్తపరీక్షలు, ఎక్స్, అల్ట్రాసౌండ్ పరీక్షలు ఉచితంగా చేశామని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డా రమ తెలిపారు. ఈ శిబిరం నందు నందు న్యూరో సర్జరీ విభాగం నందు డా ఎ.వి సుందరరావు, ఆప్తమాలజీ డా బాలసుమన్, ఆర్థోపెడిక్స్ డా రవి, జనరల్ సర్జరీ, జనరల్ మెడిసిన్, డా. వెంకట్, గైనకాలజీ డా. అనసూయ, ఇయన్టిటి డా సాయిప్రసాద్ పాల్గొని ప్రజలకు వైద్యసేవలతో పాటు సలహాలు ఇచ్చారు. పేషెంట్‌తో పాటు వారి కుటుంబ సభ్యులకు ఉపయోగపడేలా డా మన్నం శింగయ్య మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉచిత హెల్త్ కార్డును అందజేశారు. ఈ కార్డులో 365 రోజులు హాస్పిటల్లో ఏ డాక్టర్‌కైనా ఓ.పి, ఉచితం, లాబరేటరీ 20 శాతం, హాస్పిటల్లో అడ్మిట్ అయిన వారికి 15 శాతం రాయితీ ఉంటుందని తెలిపారు. డా. ఎ.వి సుందరరావు మాట్లాడుతూ ఈ హాస్పిటల్ని అత్యుత్తమ సూపర్స్పెషాలిటీ హాస్పిటల్గా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతో పనిచేస్తున్నామని క్రిటికల్ కేర్ సేవలతోపాటు, ఎమర్జెన్సీ విభాగం పటిష్టంగా ఉందని ఈ సేవలను ప్రకాశం జిల్లా ప్రజలు వినియోగించు కోవలసినదిగా కోరుచున్నామన్నారు. రిహబిలేషన్ సెంటర్‌ను, పెరలసిస్ పేషెంట్స్, యాక్సిడెంట్, ట్రామా కేసులకు ఉపయోగపడే విధంగా అత్యుత్తమ వైద్య పరికరములతో, నిష్ణాతులైన ఫిజియోథెరపి వైద్యుల ద్వారా రిహబిలిటేషన్ సెంటర్ను ఒక నెలలోపు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా 1,60,000 రూపాయల గల జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీ కేవలం 95,000 లకే జాన్సన్, జాన్సన్ ఇంప్లాంట్స్ అందిస్తున్నామని మూర్తి సాతులూరి తెలిపారు. ప్రకాశం జిల్లాలో మొట్టమొదటి స్పెయిన్, న్యూరోసర్జర్ డా ఎ.వి సుందరరావు 2004 నుండి సేవలు అందిస్తూ అనేక రకాల యాక్సిడెంట్ కేసులు, స్పెయిన్ సర్జరీలు చేశారని వారి సేవలు ఆలూరి హాస్పిటల్ నందు అందుబాటులో ఉంటారని తెలిపారు. మధ్యతరగతి, పేద ప్రజలకు అత్యంత నాణ్యమైన వైద్య సేవలు తక్కువ ధరకే అందిస్తామని డా. రమ తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. సాయిగణేష్, డా వెంకట్, మార్కెటింగ్ మేనేజర్ గోపి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి:ఎమ్మెల్యే గొట్టిపాటి





అద్దంకి మేజర్‌న్యూస్:చంద్రబాబు తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని వేలమూరి పాడు గ్రామంలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం బుధవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా వేలమూరుపాడు రోడ్డులోని వినాయక స్వామి ఆంజనేయ స్వామి ఆలయాలలో పూజలు నిర్వహించారు. అనంతరం ఎస్సీ కాలనీలోని ఇంటింటికి వెళ్లి మినీ మేనిఫెస్టో గురించి వివరించారు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని రానున్న ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేసేందుకు మహిళ, రైతు, యువత, వెనుకబడిన తరగతుల సాధికారత బలోపేతంతో పాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దటానికి ప్రకటించిన తొలి ఎజెండానే మినీ మేనిఫెస్టో అని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేలా ఆర్థికంగా పేదలను సంపన్నులను చేసేలా అన్ని వర్గాలకు భరోసా కల్పిస్తూ ఆచరణాత్మకమైన పథకాలను చంద్రబాబు ప్రకటించడం జరిగిందని అన్నారు. మీది మేనిఫెస్టోలోని మహిళలకు మహాశక్తి, యువతకు యువగళం, రైతులకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తూ అన్నదాత పథకం, ఇంటింటికి రక్షిత త్రాగునీరు, బీసీలకు రక్షణ చట్టం వంటి పథకాల గురించి వివరించారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో చంద్రబాబు నాయుడు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎన్నో వేల మందికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించారని భూమి కొనుగోలు పథకం ద్వారా వేల ఎకరాలు దళితులకు ఇచ్చారని తెలిపారు. రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమేనని రాష్ట్రంలోని అన్ని వర్గాలు సుభిక్షంగా ఉండేలా, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చడమే చంద్రబాబునాయుడు ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎస్సీ కాలనీలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగినేని రామకృష్ణ, కరి పరమేష్, కటారి నాగేశ్వరరావు, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పెంట్యాల రామాంజనేయులు, జొన్నలగడ్డ గోపి, పిన్నింటి గోపి, రామాంజనేయులు, నీటి సంఘం మాజీ అధ్యక్షుడు ఉప్పుటూరి ఆంజనేయులు, ఉప్పుటూరి నరసింహారావు, జ్యోతి రామారావు, గడ్డమడుగు సుబ్బారావు, రామ్మూర్తి, తెదేపా గ్రామ అధ్యక్షుడు జ్యోతి కోటేశ్వరరావు, రవి, డేవిడ్, ఉబ్బతోటి శ్రీనివాసరావు (కరువాది), పొలయ్య, తదితరులున్నారు.

# ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన సీఎం జగన్: కృష్ణచైతన్య






అద్దంకి మేజర్‌న్యూస్: ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అనుకున్న సమయానికి అమలుపరిచిన ఘనత ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డికే దక్కుతుందని శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గం ఇన్చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని అద్దంకి పురపాలక సంఘ ఏడవ సచివాలయం పరిధిలోని షాదీ ఖానా వద్ద బుధవారం సాయంత్రం జరిగింది. పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కృష్ణ చైతన్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్ర మంలో ముందుగా పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం జరిగిన సభలో కృష్ణ చైతన్య మాట్లాడుతూ రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలోనూ సచివాలయ వ్యవస్థ వాలంటీర్ వ్యవస్థలను తీసుకువచ్చి ప్రభుత్వం అమలుపరిచే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల ముంగిటికే చేర్చాడని అన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలుపరిచారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు మరింత మేలు జరగాలంటే తిరిగి మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల న్నారు. అందుకు అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఆయన కోరారు. 13వ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి కో-ఆప్షన్ సభ్యులు షేక్ అమీరున్, 14వ వార్డు ఇంచార్జ్ హుసేన్ భాషా, సందిరెడ్డి రమేష్, వైస్ చైర్మన్ దేసు పద్మేష్, ఏజండ్ల నాగరాజు, కొత్తగొర్ల వెంకట సుబ్బారావు, జబ్బార్, శ్రీనివాస్ రెడ్డి, పూనూరి నరేంద్ర, చైతన్య కిషోర్, సుధాకర్ రెడ్డి తదితరులున్నారు.

# రాష్ట్రస్థాయిలో ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులు



దర్శి, మేజర్‌న్యూస్: అగ్రి సెట్‌లో రాష్ట్రస్థాయిలో దర్శి విద్యార్థులు ర్యాంక్‌లు సాధించారు. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపల్ సైంటిస్ట్, హెడ్ డాక్టర్ బి.ప్రమీల రాణి, శాస్త్రవేత్త డాక్టర్ ఎల్.రాజేష్‌చౌదరి అభినందించారు.

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం దర్శి వ్యవసాయ పరిశోధన కేంద్రంకు అనుబంధంగా ఉన్న వ్యవసాయ పాలటెక్నిక్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు 2023 సెప్టెంబర్ 1వ తేదీ అగ్రిసెట్ పరీక్షలు నిర్వహించగా 2023 పరీక్ష ఫలితాలను అక్టోబర్ నెలలో పరీక్ష ఫలితాలు వెలువడినాయి. ఈ పరీక్ష ఫలితాలలో దర్శి వ్యవసాయ పరిశోధన కేంద్రకుచెందిన వ్యవసాయ పాలి టెక్నిక్ కళాశాల విద్యార్థిని విద్యా ర్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారు వీరిలో యం.హర్షిణి 37వ ర్యాంకు, ఎన్.నాగేశ్వరి 80వ ర్యాంకు, ఎస్.డి హుశ్రఫ్ 124వ ర్యాంకు, వి.తేజశ్రీ 163వ ర్యాంకు, బ్యూలా 217వ ర్యాంకులు సాధిం చారు. ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను వ్యవసాయ పాలటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ప్రమీలరాణి, డాక్టర్ ఎల్.రాజేష్ చౌదరిలు అభినందించారు.

కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు ర్యాంకులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## 19వ ఒంగోలులో భారీ అన్నదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: హరిహర అయ్యప్ప నిత్యఅన్నదాన ట్రస్ట్ ఆధ్వ ర్యంలో ఈనెల 19వ తేదీన ఒంగోలులో పివీఆర్ మైదానంలో స్వామి వారి పూజలు, భారీ అన్నదాన కార్యక్రమం జరగనుంది. అఖిల తంత్రి ప్రచార సభ రాష్ట్రచైర్మన్ శబరిమల అయ్యప్పస్వామి ఆలయ మాజీ ప్రధాన అర్చ కులు బ్రహ్మశ్రీ ఎస్ఈ శంకరన్ నంబూతిరి అధ్యక్షతన పూజా కార్యక్రమం జరగనుంది. ఉదయం 10 గంటలకు పూజా కార్యక్రమాలు, 11 గంటలకు మీటింగ్, సన్మాన కార్యక్రమం, మధ్యాహ్నం 1 గంటల నుండి 3 గంటల వరకు భారీ అన్నదాన కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ క్రమంలో స్వామి వారి పూజలు, భారీ అన్నదాన కార్యక్రమాలకు సంబంధించి జిల్లావ్యాప్తంగా ట్రస్ట్‌కు స్వాములు ఆర్థిక చేయూతను అందిస్తున్నారు. ట్రస్టు నిర్వహకులకు గుండాయపాలెం అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, భవాని స్వాముల భక్త బృందం ఆధ్వర్యంలో ఆర్థిక చేయూతను అందించి, ట్రస్టు ప్రతినిధులకి అభినందనలు తెలియజేశారు. అలాగే అన్నీ గ్రామాల వాళ్ళు కూడా సహకరించాలని ట్రస్టు నిర్వహకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు: ఎస్ఐ

దర్శి, మేజర్‌న్యూస్: వాహన చోదకులు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఇరువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇరువురిని కోర్టులో హాజరు పరిచగా దర్శి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ బోటుకు గంగాధర్ ఒకరికి పది రోజులు, మరొకరికి ఏడు రోజులు శిక్ష విధించినట్లు ఎస్ఐ తెలిపారు. తెలిసి కూడా మద్యం సేవించి ప్రమాదాలు కొని తెచ్చుకొని, తమ కుటుంబాలను ఇబ్బంది పెట్టవద్దని ఎస్ఐ కోరారు.

## ఏపిటిఎఫ్ ధర్నాలో మండల ఉపాధ్యాయులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, ఉపాధ్యా యులకు ఉద్యోగులకు సంబంధించిన డీఏ బకా యిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం విజయవాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపిటిఎఫ్)ఆధ్వర్యంలో జరిగిన మహాధర్నా కార్యక్రమంలో మండల ఏపిటీఎఫ్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాలో ఉపాధ్యాయులకు 149నెలల డిఏ బకాయిలు వెంటనే చెల్లించాలని, సరెండర్ లీవ్ బిల్లులు చెల్లించాలని, ఏపీజిఎల్ ఐపిఎఫ్ రుణాలు చెల్లించాలని, 11వ పిఆర్‌సి బకాయిలు చెల్లించాలని, 12వ పిఆర్‌సికి సంబంధించిన మధ్యంతర భృతిని 2023 జూలైనెల నుండి ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఏపిటిఎఫ్ నాయకులు తెలిపారు. మండలం నుండి ధర్నా కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు షేక్ నాయబ్ రసూల్, డి.సుబ్బరాయుడు, బి.చిన్ననారాయణ, కె.చెన్నయ్య, కె.రామసుబ్బారావు, బి.శ్రీనివాసులు, బత్తులరవీంద్ర, జీ.రామకృష్ణ, షేక్ అహ్మద్, యన్ గాంధీ, ఇండ్ల ప్రసాద్, షేక్ ఖాజా మస్తాన్, షరీఫ్, పిఎండి రఫీ, వహీద్, తదితరులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో రెండో రోజు వారోత్సవాలు



సంతమాగులూరు, మేజర్ న్యూస్: మండల కేంద్రమైన సంతమాగులూరు శాఖ గ్రంథా లయంలో రెండవ రోజు గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథ పాలకులు బి.విజయ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా పుస్తక పఠనము మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను వక్తలు విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో 29మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## 'రేపటి పౌరుల భవిష్యత్ చంద్రబాబే'



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రేపటి పౌరుల బంగారు భవిష్యత్తు కోసం అహర్నిశలు అలోచించి, శ్రమించే నాయకులు ప్రజా నాయకుడు చంద్రబాబు నాయుడు అని మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను అన్నారు. మండలంలోని పసుపుగల్లు గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీను మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడికి వెళ్లిన వైసీపీ ప్రభుత్వాని చిదరించుకునే స్థాయికి వెళ్లిందంటే ముఖ్యమంత్రి జగన్ పరిపాలన ఏవిధముగా అర్ధమవుతుంది అన్నారు. గ్రామాలలో విధులలో తిరుగుతూ కర పత్రాలను పంచుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వారి కుటుంబాలకు సూపర్ సిక్స్ పథకాలు ద్వారా ప్రయోజనాలను అందుతుయని తెలిపారు. చంద్రబాబుపై కక్షసాధింపుతోనే అక్రమ కేసులు బనాయించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీజడ్.పి.టి.సి పౌల్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శరణ ఘోషతో మారు మ్రోగిన పోలవరం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలో కార్తీక మాసం సందర్భంగా పలు దేవాల యంలో, గ్రామాలలో శివ నామ స్మరణ, అయ్యప్ప శరణంతో మారు మరోగు తుంది. భక్తులు భక్తి శ్రద్ధలతో శివాలయంలో పూజలు, అభిషేకలు నిర్వహిస్తున్నారు. మండలంలోని పోలవరం గ్రామంలో కొర్రపాటి హరి బాబు, రాణి దంపతులు పోలవరం, శంకరా పురం గ్రామాలకు చెందిన శివ, అయ్యప్ప స్వాములకు బిక్ష, సద్ది ఏర్పాటు చేశారు. మేడికొండ శివ శంకర్, చిన్న గురు స్వాములు పూజలు నిర్వహించారు. భక్తులకు కార్తీక మాస విశిష్టతలను గురు స్వాములు తెలియచేశారు.

## 20లోపు రీసర్వే పూర్తి కావాలి



ముండ్లమూరు, మేజర్ న్యూస్: మండలంలోని గ్రామాలలో రీ సర్వే ఈ నెల 20వాతేదికి పూర్తి కావాలని తహసీల్దార్ నయీమ్ అహమ్మద్ కోరారు. పోలవరం క్రాస్ రోడ్డు వద్ద గల వేద ఫార్మసీ కాలేజ్‌లో రీసర్వే సిబ్బందికి అవగాహన కల్పిం చారు. రీ సర్వేలో డ్రాఫ్ట్ ల్యాండ్ రికార్డు పనిని సిబ్బంది చేత చేయించారు. కొలతలు సమయంలో తీసుకోవలిసిన జాగ్రత్తలు గురుంచి సిబ్బందికి తహసీల్దార్ దిశ నిర్దేశం చేశారు. కొలతలు నిర్వహించేటప్పుడు సంబంధిత యజమానికి సమాచార ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిటి పుల్లారెడ్డి, వీఆర్వో రవి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాలయాలు



అద్దంకి మేజర్‌న్యూస్: విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు గ్రంథాల యాలు దోహదపడతాయని రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ దివాకర్ దత్తు అన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా అద్దంకి గ్రంథాలయ శాఖ వద్ద రెండవ రోజు కార్యక్రమాలు బుధవారం జరిగాయి. గ్రంథ పాలకుడు సుగుణ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పుస్తక ప్రదర్శన చేశారు.

ఈ సందర్భంగా రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ దివాకర దత్తు మాట్లాడుతూ చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు ఉపయోగపడే అన్ని రకాల పుస్తకాలు గ్రంథాలయంలో అందుబాటులో ఉంటాయని వీటి ద్వారా ఏ వయస్సు వారైనా పుస్తకాలు చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో 18 మంది పాఠకులు పాల్గొన్నారు.




# చిరస్మరణీయురాలు కండే మంగమ్మ

## – ఘన నివాళులర్పించిన బాలినేని, దామచర్ల, ముఖ్యనేతలు –

ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కండే శ్రీనివాసరావు తల్లి మంగమ్మ ఆదరణ స్తుతి కూడిక త్రోవగుంటలోని కండే శ్రీనివాసరావు స్వగృహం లో జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపి, టిడిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. మాజీ మంత్రి ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులు రెడ్డి, మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, లీడ్ క్యాప్ ఛైర్మన్ కాకుమాని రాజశేఖర్, కసుకుర్తి ఆదిన్న, మాజీ జడ్పీ చైర్మన్ నూకసాని బాలాజీ, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాసరావు, కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడ్ సుజాత, కార్పొరేటర్లు అంబటి ప్రసాదు, నరసయ్య, మాజీ సెంట్రల్ స్టీల్ బోర్డు మెంబర్ కే రత్నరాజు వైసిపి యువ నాయకులు ప్రణీత్‌రెడ్డి, కట్ట గోపి, ఎడవెల్లి సాంబయ్య, పిడిసిసి బ్యాంక్ సీఈవో ప్రకాష్ తదితరులు పాల్గొని మంగమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

# కృష్ణచైతన్యకు కృతజ్ఞతలు తెలిపిన ఏఎంసీ నూతన కమిటీ




అద్దంకి మేజర్‌న్యూస్: అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి సభ్యులు శాప్‌నెట్ చైర్మన్ నియోజకవర్గ ఇన్చార్జ్ బాచిన కృష్ణ చైతన్య బుధవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. సింగరకొండ రహదారిలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏఎంసి నూతన కమిటీ చైర్మన్ గా నియమితులైన జజ్జర ఈశ్వరమ్మ ఆనందరావు వైస్ చైర్మన్ గా నియమితులైన మాకినేని శ్రీనివాసరావు మరియు సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం ఇచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి, సంధి రెడ్డి రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గుజ్జుల జగన్మోహన్ రెడ్డి, సోమా శ్రీనివాస్ రెడ్డి, ఏడుకొండలు, కొత్త గొర్ల వెంకట సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# స్వయం సహాయక సంఘాల సభ్యులకు మెరుగైన జీవనోపాధి కల్పించాలి

**పథకాల అమలులో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు**
**వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులకు హెచ్చరిక**





ఒంగోలు, మేజర్‌న్యూస్: స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అమలు చేయడంలో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అధికారులను హెచ్చరించారు. బుధవారం ప్రకాశం భవనం నుంచి మండలాలలోని సి.సి.లు, ఏ.పి.ఎం.లు, వి.ఓ.ఏ.లు, గ్రామ సంఘాల అధ్యక్షులతో ఈ పథకాల అమలు, తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలపై అవగాహన కలిగిఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు. ఈ సంఘాల వారికి మెరుగైన జీవనోపాధి కల్పించేలా పి.ఎం ఈ.జి.పి., పి.ఎం.ఎఫ్.ఎం.ఈ., స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజీ, సి.ఐ.ఎఫ్., ఫిష్ ఆంధ్ర ద్వారా వారికి రుణాలు ఇస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా కొత్త యూనిట్లు ఏర్పాటు చేసుకోవడానికి ఆసక్తి ఉన్న ఆరు వేల మంది లబ్ధిదారులను ఈ పథకాల క్రింద గుర్తించినట్లు ఆయన తెలిపారు. దీనికి సంబంధించి 20వతేదీ లోపు డాక్యుమెంట్లు సేకరించాలని చెప్పారు. వీటికి సంబంధించి డి.పి.ఆర్.ను 20 నుంచి 25వ తేదీ లోపు పూర్తి చేయాలన్నారు. 25 నుంచి 30వ తేదీ లోపు డి.ఐ.సి. మంజూరు తీసుకోవాలన్నారు. డెయిరీ యూనిట్లకు సంబంధించి మేలురకం గేదెలను పక్క రాష్ట్ర, జిల్లాల నుంచి తెప్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీని కోసం జాయింట్ కలెక్టర్ స్థాయిలో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఈ యూనిట్లను గ్రౌండింగ్ చేయడంలో నిర్లక్ష్యం వహించరాదన్నారు. మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓ.లు ఈ యూనిట్లను సందర్శిస్తారని, అవకతవకలను గుర్తిస్తే సంబంధిత అధికారులను ఉపేక్షించనని కలెక్టర్ హెచ్చరించారు. స్త్రీనిధి, ఉన్నతి రుణాల రికవరీ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ రికవరీలో అవకతవకలు జరిగితే సంబంధి త సిబ్బంది పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. రవికుమార్, డి.పి.ఎం. (ఎల్.హెచ్.) డేవిడ్, డి.పి.ఎం. (బ్యాంకు లింకేజీ) సుబ్బారావు, స్త్రీనిధి ఏ.జి.ఎం. హర్షవర్ధన్, చేయూత డి.పి. ఎం. రాంబాబు, ఉన్నతి కో-ఆర్డినేటర్ శ్రీనివాసప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ ఓటు హక్కు పొందాలి:కలెక్టర్




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజాస్వామ్య ప్రభు త్వాలను ఏర్పాటు చేయడంలో యువతే కీలకపాత్ర పోషిస్తుందని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ చెప్పారు. దీని కోసం అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు చేయించుకో వాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడానికి బుధవారం క్విజ్ కాలేజీలోని విద్యార్థులకు నిర్వ హించిన అవగాహనా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉండాలో ప్రజలే నిర్ణయించు కోవడానికి ఐదేళ్లకోసారి ఎన్నికలు జరుగుతుంటా యని చెప్పారు. 18 ఏళ్లు నిండిన వారు వచ్చే ఏడాది జరిగే ఎన్నికలలో ఓటు వేయబోతు న్నారని ఆయన అన్నారు. 18 ఏళ్లు నిండినా ఇప్పటికీ ఓటరుగా నమోదు చేసుకోని వారు తక్షణమే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. పాలకులుగా ఎవరు ఉండాలో నిర్ణయించే అధికారం ఓటర్లకు రాజ్యాంగం కల్పిస్తు న్నందున సమాజంలో జరుగుతున్న పరిణామా లను కూడా గమనిస్తూ ఉండాలని విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన సూచించారు. తమ పరిసర ప్రాంతాలలో ఇప్పటికీ ఓటరుగా నమోదు చేసుకోని అర్హులు ఉంటే వారికి కూడా ఈ విషయాలను తెలియజేయాలని కలెక్టర్ చెప్పారు. 18 ఏళ్లు పూర్తికాబోతున్న వారు కూడా ప్రాస్పెక్టివ్ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించిందన్నారు. వీటిని గమనించి క్విజ్ కాలేజీలోని విద్యార్థులందరూ ఓటర్లుగా నమోదు కావాలని ఆయన పిలుపు నిచ్చారు. యాజమాన్యం కూడా ఈ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ వై.వి హను మంతరావు మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవడంతోపాటు ఓటు వేయాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. కళాశాలలోని విద్యార్థులందరూ ఈ విధంగా ముందుకు వచ్చేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. విశ్వేశ్వరరావు, తహ శీల్దార్ మురళి, కళాశాలలోని వివిధ విభాగాల అధి పతులు పాల్గొన్నారు.

# మా మద్దతు జనసేనకే...

**ఒంగోలులో 'జనచైతన్య యాత్ర'కు ప్రజల నుండి విశేష స్పందన**

**47వ రోజు 30వ డివిజన్‌లో పర్యటించి బృందం**



ఒంగోలు,మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఒంగోలు చేపట్టిన జనచైతన్య యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఈ సారి మా మద్దతు జనసేనకే అని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. బుధవారం నాటికి 47వ రోజుకు చేరుకుంది. 30వ డివిజన్ స్థానిక నాయకులు గల గల శ్రీనివాసరావు, గల గల పవన్, దొంతుల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఇంటింటికి పర్యటించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాలు, ఒంగోలు నగర ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి సుధాకర్ చంగళశెట్టి, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఆకుపాటి ఉష, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, జనసేన నాయకులు జనసేవ శ్రీనివాస్, నరసింహారావు, అవినాష్ పర్చూరి, మనోజ్ నాయుడు, శ్రీకాంత్, సాయి చందు, జగదీష్, వెంకట్, అశోక్ చంగలశెట్టి, బాలు పాల్గొన్నారు.

# దళితుల భూమిని ఆక్రమించిన తిరుపతిరెడ్డి ముఠాను అరెస్ట్ చేయాలి

**కనిగిరి డిఎస్పీతో కలిసి ఆక్రమణకు గురైన భూమిని పరిశీలిస్తున్న నీలం**



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: హనుమంతుని పాడు మండలం హాజీపురంలో గాయం తిరుపతి రెడ్డి కబ్జా చేసిన దళితుని భూమిని కనిగిరి డిఎస్పీ రామరాజుతో కలిసి దళిత నేత నీలం నాగేంద్ర రావు పరిశీలించారు. హాజీపురం గ్రామంలో పిరుమాల ఆనందరావు అను దళితుని 2.52 సెంట్ల భూమిని గాయం తిరుపతి రెడ్డి ఆక్రమించుకున్నాడు. డికే పట్టా కలిగిన దళితులు ఉపాధి కోసం రాష్ట్రంలోని బిలాస్పూర్ వెళ్లారు. ఇదే అదునుగా భావించిన గాయం తిరుపతి రెడ్డి దళితుని భూమి ఆక్రమించి మీ దిక్కున్న చోట చెప్పుకోమని బెదిరించారు. బాధితులు దళిత నేత నీలం నాగేంద్రరావును ఆశ్రయించారు. బాధితులు గ్రామ సచివాలయంలో భూమి సర్వే కొరకు చలానా కడతాం అన్న కానీ కట్టించుకోలేదు. ఈ పోలీస్ వారు కూడా కేసు కట్టకుండా పిలిచి మాట్లాడదాం అని కాలయాపన చేశారు. ఈ నెల 4వ తేదీన నీలం హాజీపురం వచ్చి భూమిని భూమి రికార్డు లను పరిశీలించి హెచ్ఎం పాడు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయించారు. ఈ ఘటన క్రైమ్ నెంబర్ 85/2023 ఎస్సీ ఎస్టీ కేసుగా నమోదు అయ్యింది.ఈ నెల 14వ తేదీన జిల్లా ఎస్పీ మల్లికాగార్గ్ ను కలిసి దళితుని భూమి ఆక్రమించిన గాయం తిరుపతి రెడ్డి పై ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ పెట్టాలని నీలం నాగేంద్ర రావు డిమాండ్ చేసారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో కనిగిరి డిఎస్పీ రామరాజు హెచ్ఎం పాడు ఎస్ఐ పులి శివ నాగరాజుతో కలిసి విచారణ చేపట్టారు. మొదట గాయం తిరుపతి రెడ్డి ఇంటి వద్ద భూ హక్కు దారులైన పిరుమాల ఆనంద్‌రావును తదితరులను విచారించారు. తరువాత కబ్జాకు గురైన దళితుని పొలాన్ని పరిశీలించారు. దళిత నేత నీలం నాగేంద్ర రావు దళితుల భూ ఆక్రమించిన గాయం తిరుపతి రెడ్డి ముఠాను అరెస్ట్ చెయ్యాలని కనిగిరి డిఎస్పీని డిమాండ్ చేశారు. తరువాత హెచ్ఎంపాడు మండల కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ పుల్లారావుతో దళితుల భూమి ఆన్లైన్ రికార్డు పరిశీలించారు. తొరగా భూమి సర్వే జరిపి రిపోర్ట్ కనిగిరి డిఎప్పుడు కి పంపించాలని దళిత నేత నీలం తహసీల్దార్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దార అంజయ్య, తానికొండ ఆనంద్, కాకుమాను రవి, యర్రమోతు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జగన్ సార్...మీ నీడ మాకు...మా అండ మీకు...

### ఏపిజీఈఎస్ఏ 2వ వార్షికోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి మేరుగ



ఒంగోలు, మేజర్‌న్యూస్ :జగన్ సార్...మీ నీడ మాకు, మా అండ మీకు అనే నినాదంతో ముందుకు సాగుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు సర్వీస్ అసోసియేషన్ రెండో వార్షికోత్సవ బ్రోచర్‌ను మంత్రి మేరుగ నాగార్జున ఆవిష్కరించారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు నేతృత్వంలో తాడేపల్లిలో మంత్రి చేతుల మీదగా బ్రోచర్‌ను ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. సంఘ సభ్యులు మంత్రి చేత బ్రోచర్ ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులతో స్నేహపూరిత వాతావరణంలో ఉంటూ ఉద్యోగులు ప్రభుత్వం వేరు కాదని నిరూపించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రెండవ వార్షికోత్సవం ఈనెల తేది 19 ఆదివారం విజయవాడలో విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావుతో పాటు కార్యదర్శులు పి.ఏలి కొండారెడ్డి, కొండపల్లి శ్రీనివాసరావు, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దిశ యాప్‌తో పలు ఉపయోగాలు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: దిశ యాప్‌తో పలు ఉపయోగాలు ఉన్నాయని ఎస్ఐ యు.వి కృష్ణయ్య అన్నారు. మండలంలోని దిశ యాప్‌పై స్పెషల్ డ్రైవ్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కష్ట కాలంలో దిశ యాప్ బాగా ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా విద్యార్థిని లకు, మహిళా లకు ఉపయోగంగా ఉంటుందని అన్నారు. దీనిపై మండల ప్రజలకు అవగాహనా కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

## జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దింపటమే ధ్యేయం

### టిడిపి -జనసేన ఉమ్మడి ఆత్మీయ సమావేశంలో మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జనసేన నియోజవర్గం ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని సౌజన్య ఫంక్షన్ హాల్‌లో టిడిపి-జనసేన ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ముఖ్యనాయకులు పాలొన్నారు. దీనికి ముఖ్య అతిథులుగా మార్కాపురం మాజీ శాసన సభ్యులు కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ మార్కాపురం నియోజక వర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పాల్గొన్నారు. సమావేశంలో భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, జనసేన ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ భవిష్యత్తులో క్షేత్రస్థాయిలో ఇద్దరం కలిసి పోరాటం చేద్దామని రెండు పార్టీలు పోరాటం చేసి అవినీతి అరాచకంతో గద్దనెల్లుతున్న వైసిపి పార్టీని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి డిక్లరేషన్ ప్రకటించారు. ఈసమావేశంలో తెలుగుదేశం, జనసేన సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో టిడిపిలో చేరికలు



ఉలవపాడు, మేజర్ న్యూస్ : ఉలవపాడు మండలం వీరేపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాల వారు తెలుగు దేశం పార్టీలో చేరారు. వీరేపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు లక్కంరాజు సుధాకర్ వర్మ ఆధ్వర్యంలో వారంతా పార్టీలో చేరగా తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు వారిని సాదరంగా పార్టీ లోకి ఆహ్వానించారు. చేరిన వారిలో గొల్లపూడి సత్యం, కుమ్మరి వేంకటేశ్వర్లు, దోనేపూడి నరసింహం, మర్లపాటి మైకేల్,కుమ్మరి రవి, ఎండ్లూరి నతానియేలు తదితరులు ఉన్నారు. వారు మాట్లాడుతూ తమంతా 70ఏళ్ళ నుంచి మానుగుంట కుటుంబానికి మద్దతిస్తూ వస్తున్నాం. అప్పట్లో ఆదినారాయణ రెడ్డి, తర్వాత మహీధర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేశాం. కానీ మాకు సరైన గుర్తింపు ఇవ్వలేదన్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక అసలు పట్టించుకోలేదు. కేవలం మా ఓట్లే వారికి కావాలి. ఎన్నికలయ్యాక మా అవసరం వారికి లేదనిపించింది అందుకే ఆ పార్టీని వదిలేసి తెలుగు దేశం పార్టీలో చేరుతున్నాం. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో ఇంటూరి నాగేశ్వరరావు గెలుపు కోసం శాయశక్తులా కృషి చేస్తాం అని లక్కంరాజు సుధాకర్ వర్మ తెలిపారు. వీరేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు మోదుగల గురవయ్య, పార్టీ నాయకులు లక్కంరాజు నరేష్ వర్మ, ఆదినారాయణ రాజు, కందగట్ల సత్యం, నాగరాజు, మహేష్, చాగల్లు గ్రామ పార్టీ అధ్యక్షుడు తమ్మినేని శ్రీనివాసులు, నాయకులు వల్లూరి వెంకటరమణయ్య, వర్థినేని శ్రీనివాసులు, రాయపాటి మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## 21న ఒంగోలులో 'సామాజిక సాధికార బస్సు యాత్ర'ను విజయవంతం చేయాలి

### - ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని పిలుపు -



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 21వ తేదీన ఒంగోలులో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేసిన మాజీ మంత్రి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి పిలుపు నిచ్చారు. నగరంలోని ఏమ్మెల్యే బాలినేని నివాసంలో ఒంగోలు నగర పార్టీ నాయకులు, కార్యకర్తలతో మాజీ మంత్రి ఒంగోలు ఏమ్మెల్యే బాలినేని శ్రీనివాస్ రెడ్డి సామాజిక సాధికార బస్సు యాత్ర పై సమీక్ష సమావేశ నిర్వహి ంచారు. నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి బాలినేని మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారని, వారికి ఈ ప్రభుత్వంలో జరిగిన న్యాయం ప్రజలకు వివరించేందుకు సామాజిక సాధికార బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈనెల 21వ తేదీన ఒంగోలు నగరంలో బస్సు యాత్ర జరుగుతుందని, ఈ బస్సు యాత్రలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల చైర్మన్లు డైరెక్టర్లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, ఓడా చైర్మన్ సింగరాజు మీనా కుమారి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సయ్యద్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గోలి తిరుపతిరావు, గంటా రాము, అయినాబత్తిన ఘనస్యం, సువర్ణ, డివిజన్ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు, వివిధ కార్పొరేషన్ చైర్మన్ డైరెక్టర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దీన్ దయాల్ స్పర్ష్ యోజన పోటీ పరీక్షా ఫలితాల్లో 26 మంది విద్యార్థులు ఎంపిక

### ప్రకాశం పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ హరిప్రసాద్‌శర్మ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ తపాలా శాఖ వారు ఈ సంవత్సరం (2023-24) నిర్వహించిన దీన్ దయాల్ స్పర్ష్ యోజన పోటీ పరీక్షకు ఆంధ్ర ప్రదేశ్ నుండి 6,384 మంది విద్యార్థులు హాజరైనారు. ప్రకాశం పోస్టల్ డివిజన్ నుండి 484 మంది విద్యార్థులు హాజరైనారు. ఈ పరీక్షకు సంబంధించిన మొదటి దశ ఫలితాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ నుండి మొత్తం 173 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగినది. వీరిలో ప్రకాశం పోస్టల్ డివిజన్ నుండి 26 మంది విద్యార్థులు ఎంపిక కావడం విశేషం. ఈ పోటీ పరీక్షలో పాల్గొన్న, ఎంపికైన విద్యార్థులకు, ప్రోత్సహించిన అధ్యాపకులకు, తల్లిదండ్రులకు అభినందలను, శుభాకాంక్షలను హరి ప్రసాద్ శర్మ సీనియర్ సూపరిండెంట్, ప్రకాశం పోస్టల్ డివిజన్ వారు తెలియజేశారు. తదుపరి రెండవ దశకు ఎంపిక కాబడిన 26 మంది విద్యార్థులు ఫిలాటెలి స్టాంప్స్ పైన ఈ క్రింది పేర్కొనబడిన ప్రాజెక్ట్‌లో ఏదైనా ఒక ప్రాజెక్ట్ ను చేసి అసిస్టెంట్ డైరెక్టర్ ( ఫిలటెలి), చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ ఆఫీస్, ఆంధ్రప్రదేశ్ సర్కిల్, విజయవాడ వారికి రిజిస్టర్డ్ పోస్ట్/ స్పీడ్ పోస్ట్ ద్వారా తేదీ ఈ నెల 30లోపు పంపించాలన్నారు. ఎంపిక కాబడిన విద్యార్థులకు దీన్ దయాల్ స్పర్ష్ యోజన స్కాలర్షిప్ ప్రోత్సాహకం గాను వారికీ ఒక సంవత్సరంగాను రూ.6వేలు నగదు ప్రోత్సాహము ఇవ్వబడునని తెలియచేశారు.

## ఎన్నికల విధుల్లో ఉద్యోగులు నిర్లక్ష్యం వీడాలి

### - జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ హెచ్చరిక -

ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఎన్నికల సంబంధిత విధులలో పాల్గొనే సిబ్బంది ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ హెచ్చరించారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన క్లెయిమ్స్ పరిష్కారంపై బుధవారం కలెక్టరేట్లోని స్పందనహాలులో సంతనూతలపాడు నియోజకవర్గ బి.ఎల్.ఓ.లు, సూపర్వైజర్లతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ క్లెయిమ్స్ అన్నీ ఈ నెలాఖరులోగా కచ్చితంగా క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. రోజువారీ ప్రగతి నివేదికను తనకు పంపించాలని ఆదేశించారు. బి.ఎల్.ఓ.లలో సచివాలయ సిబ్బంది కూడా ఉన్నందున ఎన్నికలకు సంబంధించిన విధులను మన రెగ్యులర్ డ్యూటీ కాదనే అభిప్రాయంతో ఎవరూ ఉండరాదని, ప్రభుత్వం నుంచి జీతం తీసుకుంటున్న ఏ ఉద్యోగినైనా చట్టప్రకారం ఎన్నికల విధులలో ఉపయోగించుకోవచ్చు అని చెప్పారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పెళ్లి చేసుకుని వేరే ప్రాంతానికి వెళ్లిపోయిన మహిళలు, చనిపోయిన, వలస వెళ్లిన వారి ఓట్ల తొలగింపు విషయంలో బిఎల్ఓలు కచ్చితంగా నిబంధన ప్రకారం వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఈ.పి.నిష్పత్తి, జండర్ నిష్పత్తిని బేరీజు వేసుకోవాలని చెప్పారు. ఈ విషయాలలో వాలంటీర్లను ఎంత మాత్రమూ భాగస్వాములను చేయవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె. శ్రీనివాసులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వరకుమార్, నియోజకవర్గంలోని తహసీల్దారులు పాల్గొన్నారు.



## ఐనముక్కలలో 'మా నమ్మకం నువ్వే జగన్', ' వై ఎపి నీడ్స్ జగన్'

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలలోని సచివాలయం-4 ఐనముక్కల పరిధిలో వైఏపీనీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాసరరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా సచివాలయ పరిధిలో ప్రజలకు ప్రభుత్వం నుండి అందిన సేవలు మొత్తం పథకాల వారీగా ఎంత అమౌంట్ ఆ కుటుంబాలకు చెందింది అనేటువంటి బోర్డులు ఆవిష్కరణ చేశారు. ఈ ఆవిష్కరణలో మండల గ్రామ సర్పంచ్ చిత్తూరు హారిక, మండల వైసీపీ కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డిలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మండల వైసిపి నాయకుడు గుమ్మ ఎల్లేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి జగనన్న ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రతిఒక్క కుటుంబానికి లబ్ధి చేకూర్చారని ఆ లబ్ధితో ప్రతి ఒక్క కుటుంబం అభివృద్ధి చెందిందని తెలిపారు. ముఖ్య వక్తగా విచ్చేసిన రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అబ్దుల్ మజీద్ మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ఎందుకు ఈ రాష్ట్రానికి కావాలి అన్నప్పుడు ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందిన విధానమే నిదర్శనమని కనుక జగన్మోహన్‌రెడ్డి పరిపాలన ఎప్పటికీ అవసరమని అందులో భాగంగానే ఆయనను మనందరం కలిసి గెలిపించుకోవాల్సిన అవసరం మరల ముఖ్యమంత్రిని చేయాల్సినటువంటి అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి, సచివాలయ కార్యదర్శి బ్రహ్మాచారి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నాగయ్య, ఉప సర్పంచ్ రసూల్, గ్రామ పెద్దలు ఎక్కంటి లింగారెడ్డి, ఎక్కండి మల్లారెడ్డి,ఎక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి,చిట్యాల యోగి రెడ్డి, కంబాలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, చిట్యాల, శ్రీనివాస్ రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ గుండారెడ్డి రమణారెడ్డి, ఒంటేరు నాగేశ్వరరావు, నాగేశ్వరరావు, సాదం పిచ్చయ్య, సచివాలయ సిబ్బంది వెంకటేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, సుస్మిత, శివాలయ పరిధిలోని వాలంటీర్లు, మహిళలు, ప్రముఖులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని ద్రోహం చేస్తున్న బి.జె.పి:సిపియం

దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న బిజెపి పార్టీ విధానాలను ప్రజలందరూ వ్యతిరేకించాలని సిపియం దర్శి నియోజక వర్గ కార్యదర్శి తాండవ రంగారావు అన్నారు. విజయవాడలో సిపియం అధ్వర్యంలో జరిగే ప్రజారక్షణ భేరి బారీ బహిరంగసభ , ప్రదర్శన లో దర్శి నియోజక వర్గం నుంచి కార్యకర్తలు బయలు దేరి వెళ్లారు. సిపియం ప్రజలకు అండగా పార్టీలు అన్ని ప్రజాప్రణాళిక అమలు చేయాలని సిపియం పోరాడుతుందని కోరారు. గ్యాస్ బండ 400 రూపాయలు, యూనిట్ కరెంటు రూపాయికి ఇవ్వవచ్చని, పెట్రోల్ 60 కే ఇవ్వాలని, ఎరువులు, గిట్టుబాటు ధర చట్టం చేయాలని, నిత్యావసర సరుకులు కందిపప్పు, నూనె, ఉప్పు, సబ్బులు, చెక్కర ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న గ్యాస్, పరిశ్రమలు, ప్రభుత్వరంగం మొత్తాన్ని బిజెపి మోదీ అమ్ముతున్నా ముఖ్యమంత్రి జగన్, ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం ఎక్కడా మాట్లాడటం లేదని అందరూ లొంగిపోయి జపం చేస్తున్నారని, జనసేన నేత పవన్ కల్యాణ్ మళ్ళీ మోదీ ప్రదానమంత్రి కావాలని కోరుచున్నారని ఆయనలో ఏమి అభివృద్ధి చేసి రావాలని అంటున్నారని, ప్రత్యేక హోదా ఇవ్వనందుకు, విశాఖ ఉక్కు పరిశ్రమ అమ్ముతుంనందుకు, రాష్ట్రాన్ని నాశనం చేసినందుకు జనసేన మోదీ రావాలని కోరుతుందా అని ప్రశ్నించారు. పెట్రోల్, గ్యాస్, కరెంటు సంస్కరణలు, బ్యాంకులు అమ్మడం, రైతులకు గిట్టుబాటు ధరల చట్టం, ఎరువుల ధరల పెరుగుదల చేసి అన్ని వర్గాలను మోదీ చుట్టు తిరుగుతున్న పార్టీలను రక్షించుతున్నారని ఆయన వివరించారు. ఈ సభలో దరిశి, దొనకొండ, ముండ్లమూరు, కురిచేడు మండల నాయకులు సందు వెంకటేశ్వరరావు, ఉప్పు నారాయణ, పుల్లయ్య, చిరుపల్లి అంజయ్య, అనిల్, ఆంజనేయులు, నాగేశ్వరరావు, ఆది నారాయణ, కొండలు పాల్గొన్నారు.



## గెలుపే లక్ష్యంగా పనిచేయాలి: ఉగ్ర



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి మండలం తుమ్మకుంట గ్రామానికి చెందిన ఎస్సీ బీసీ 50 కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు కనిగిరిలోని అమరావతి గ్రౌండ్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు అనంతరం నరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం ప్రస్తుత ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాలను వ్యతిరేకిస్తూ తెలుగుదేశం పార్టీలోకి వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు బేరి పుల్లారెడ్డి, మాజీ ఎంపీపీ నంబుల వెంకటేశ్వర్లు, తుమ్మగుంట్ల గ్రామానికి చెందిన తెల్లగడ్డం గంగయ్య, ఈర్ల శ్రీను, మాజీ ఎంపీటీసీ నారబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రమణయ్య యాదవ్, కంపన తిరుపతయ్య, ఇండ్ల వీరాస్వామి, చియాద్రి నాగేష్, ఇండ్ల చిన్న ఓబయ్య, నరబోయిన వెంకటయ్య, మర్రి రమణయ్య, పరిసపోగు యాకోబు, ఇండ్ల రమేష్, తుమ్మల మాల కొండయ్య, గోగు సుబ్బయ్య, బ్రహ్మయ్య, రామయ్య, మధు, నాగేశ్వరరావు, వెంకటేష్, బుస్సయ్య, సమియేలు, చిన్న దిబ్బయ్య, కాళిదాసు కొండయ్య దేవ దాసు సురేష్, ప్రసాద్ రమణయ్య, కళ్యాణ్ నాగరాజు వెంకటేశ్వరరావు తదితరులు వైసీపీ వీడి టీడీపీలో చేరడం జరిగింది.

## పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



పొదిలి, మేజర్‌న్యూస్: లక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి మొదటి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా బుధవారం టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఉభయ దాత వరికుట్ల అనిల్ దంపతులను వారి నివాసం నుండి మేల తాళాలతో ఆలయ కమిటీ సభ్యులు ఆలయం వద్దకు తోడుకొని వచ్చారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఉభయ దాత వరికుట్ల అనిల్ తన సొంత నిధులతో పెద్ద ఎత్తున భోజన ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు, కోలాటం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రావణి వెంకటేశ్వర్లు, ఎక్కలి శేషగిరిరావు, గునుపూడి భాస్కర్, శనగపల్లి నాగేశ్వరరావు, భాస్కర్, స్వామి రాజా, సోమిశెట్టి చిరంజీవి, కలువా సత్యనారాయణ, ఎలిశెట్టి విజయ గౌరీ, శ్రావణి నారాయణ, రోల్ల శీను, నాగేశ్వరరావు, ఒగ్గు వెంకటరామయ్య, భక్తులు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ వర్క్ షాప్ ఆన్ అగైన్ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్

బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరంగ్ కాలేజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వెబ్ నర్ ఇంటర్నేషనల్ వర్క్ షాప్ ఆన్ అగేల్ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్. అనే అంశం పై ఇంజనీరింగ్ విద్యార్థులకు 5 రోజుల ఆన్‌లైన్ వర్క్ షాప్ ఈరోజు ప్రారంభం అయింది. ఈ కార్యక్రమం లో బాపట్ల ఎడ్యుకే షన్ సొసైటీ గవర్నింగ్ బాడీ మెంబెర్స్ ప్రెసిడెంట్ ముప్పలనేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు-1దొప్పలపూడి రామమోహన్ రావు , ఉపాధ్యక్షుడు-2 గెల్లి దిలీప్ కుమా ర్ , సెక్రటరీ మానంనాగేశ్వరావు, జాయింట్ సెక్రటరీ కొమ్మినేని హరి పద్మ ప్రసాద్, కోశాధికారి తాళ్లూరి రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈ వర్కుషాప్ ద్వారా ఇంజనీరింగ్ విద్యార్థులకు సాఫ్ట్వేర్ రంగం లో ఉద్యోగ అవకా శాలు పొందటానికి కావలసిన నైపుణ్యాలు పెంపొం దించుకోవ డానికి వీలు ఉంటుంది అని ప్రధానాచార్యులు డా.ఎ షేక్ నజీర్ ఉద్ఘాటించారు. ఈ వర్క్ షాప్ లో ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలో ని అనుభవజ్ఞులు రిసోర్స్ పర్సన్స్ గా వ్యవహరిస్తారని విభాగాధిపతి పేర్కొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందటానికి సీఎంగా జగనన్న ఉండాలి

రేపల్లె మేజర్, న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రిగా జగనన్న కొనసాగాలని రేపల్లె మండలం వైయస్సార్ పార్టీ కన్వీనర్ గాదె వెంకయ్య బాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని గంగడిపాలెం పంచాయతీలో ఏర్పాటు చేసిన రాష్ట్రానికి జగనన్న అవసరం కార్యక్రమంలో భాగంగా ముందుగా గంగడిపాలెం, మృత్యుంజయ పాలెం, జొన్నవారిపాలెం, అడవి పాలెం గ్రామాలలో నిరంతరం 24 గంటలు విద్యుత్ ను అందించేందుకు పనుల నిమిత్తం భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గాదె మాట్లాడుతూ రేపల్లె మండల పరిధిలోని ప్రతి గ్రామంలో జగనన్న సంక్షేమ పథకాలు కులాలకు మతాలకు అతీతంగా అందిస్తున్నామని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కృషితో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నామని ఆయన తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు పెనుమాల సుశీల మేడికొండ సుధాకర్ చంద్రహాసన్ మాట్లాడుతూ మండల పరిధిలో ప్రతి గ్రామంలోని సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నా



మని రహదారుల నిమిత్తం నిధులు మంజూరు చేసి నూతన రహదారులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నిజాంపట్నం మండల పరిషత్ అధ్యక్షులు మోపిదేవి విజయనిర్మల హరినాథ్ బాబు మాట్లాడుతూ నియోజక వర్గంలో కోట్ల రూపాయలు హెచ్చించి రాజ్యసభ సభ్యులు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని దానికి నిదర్శనం ఏ గ్రామానికి వెళ్లిన అక్కడ కనిపించే సచివాలయాలు రైతు భరోసా కేంద్రాలు రహదారులు అని ఆయన తెలిపారు. గ్రామ సర్పంచ్ తిరుమల శెట్టి శివాజీ మాట్లాడుతూ గ్రామంలో కోట్ల రూపాయలు హెచ్చించి సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగాయని ఆయన తెలిపారు. పంచాయతీ పరిధిలో రెండు కోట్ల రూపాయలతో నిరంతర విద్యుత్తు సరఫరా నిమిత్తం పనులను ప్రారంభిస్తున్నామని అందులో భాగంగానే నూతన స్తంభాలను ఏర్పాటు చేయుటకు భూమి పూజ చేశామని తెలిపారు. కులమత పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలుస్తున్నామని సర్పంచ్ అన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఎదురు చూస్తున్న సమస్యలను పరిష్కరిస్తున్న రాజ్య సభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావును రానున్న ఎన్నికలలో అఖండ మెజార్టీతో గెలిపించి ఆయన రుణాన్ని మనం తీర్చుకోవాలని గ్రామస్తులను సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మండలి అంజయ్య, జేసీ కన్వీనర్ కాగితాల కృష్ణ కిషోర్, సర్పంచ్ కర్ర మల్లేశ్వర రావు,నాయకులు శ్రీనివాసరావు,, తోట రాంబాబు, పుల్లారావు, సీనియర్ నాయకులు గరికిపాటి బానుకోటి, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ పరిద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకలాపాలను బాధ్యులు వేగవంతం చేయాలి

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం సూచించిన పార్టీ కార్యకలాపాలను వేగవంతం చేసి పూర్తి చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. బుధవారం రాత్రిపార్టీ పార్టీ అధ్యక్షుడు కుక్కల వెంకటేశ్వరరావు అధ్యక్షతన కార్యాలయంలో జరిగిన బూత్ లెవెల్ క న్వీనర్స్,బూత్ మానిటరింగ్ చీఫ్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన ఓటర్ల లిస్టులను పూర్తిగా అధ్యయనం చేసి,మరణించిన వారు,డబల్ ఎంట్రీలు,ఒక పేరు పలుచోట్ల ఉన్న యెడల వారిని గుర్తించి బిఎల్వోలుకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమాన్ని వేగవంతం చేసి, బాండ్లను పూర్తి చేయించి పార్టీ ప్రధాన కార్యాలయానికి తెలియజేయాలన్నారు. ఈ సమావేశంలో



యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,బట్టు మల్లికార్జున రావు(చిన్ని),యడ్ల జయశీలరావు,కనపర్తి సుందరరావు,కటకం కుమారస్వామి,ఆదిన బసవపున్నయ్య,బుజ్జి, కంభం సుధీర్, సయ్యద్ కలాం, యర్రంశెట్టి శంకర్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్ర గ్రంథాలయం నందు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 2వ రోజు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలతో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా సి.హనుమంతరావు, డిప్యూటీ సిఈఓ విచ్చేసి పుస్తక ప్రదర్శనకు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. తదుపరి జరిగిన సభ నందు డిప్యూటీ సిఈఓ మాట్లాడుతూ చదువుకొనే రోజుల నుంచి గ్రంథాలయంనకు వచ్చి పుస్తకాలు చదివే వారని, దాని వల్ల చాలా నేర్చుకున్నానని, గ్రంథాలయంలో అందరికి ఉపయోగపడే పుస్తకాలు ఉన్నాయన్నారు. తదుపరి ఉపగ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి మాట్లాడుతూ గ్రంథాలయంలో పోటి పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, కంప్యూటర్, కథలు, చరిత్ర, నవలలు, ఆధ్యాత్మికం,సైకాలజీ



మొదలైన రకాలైన పుస్తకాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, యం.శ్రీనివాసులు, డి.సందీప్, పి.ఇమ్మా నుయేలు, యం.శివ కుమారి, జి.శ్యాంసన్, టి.కృష్ణవేణి, వై.మృదుల్ కుమార్, జన విజ్ఞాన వేదిక సభ్యులు, ఉపాధ్యాయులు డి.యల్.ప్రసాద్, పి.పేరయ్య, నున్నా ఆంజనేయులు, పాఠకులు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెంలో పురామానవుల రాతిచిత్రాలు

యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామం బోయలపల్లికి తూర్పున గంగపాలెం పొలంలో 15.969085 ఉత్తర అక్షాంశాలు, 79.352365 తూర్పు రేఖాంశాల వద్దనున్న చక్రాలబోడు రాతిగోడల మీద పురామానవులు వేసిన గీరుడుబొమ్మలు(పెట్రోగ్లైఫ్స్), తెలుపురంగు రాతిచిత్రాలను చరిత్ర పరిశోధకులు తురిమెళ్ళ శ్రీనివాసప్రసాద్ గుర్తించారు. రకరకాల ఆకృతులలో ఉన్న ఈ చెక్కుడుబొమ్మలు కొన్ని గుర్తించుటకు వీలులేకున్నవి. ఒక రాతిగోడపై తెలుపువర్ణంలో మూడు మూపురపు ఎద్దులను చిత్రించారు. ఒకచోట వృత్తంతో కూడిన త్రిశూలాన్ని పురామానవులు తమ సమూహ చిహ్నంగా గీశారు. చిత్రిత శిలాశ్రయంలో ఈ రాతికళా చిత్రాలు వాటిలో చిత్రించిన మూపురపుటెద్దుల ఆధారంగా కొత్తరాతియుగం చివరిదశలో



వేసినట్లు చెప్ప వచ్చు. వీటిచిత్రాలను చారి త్రక పరిశోధకులు ప్రొఫెసర్ శ్రీరామోజు హరగోపాల్, బి.వి.భద్రగిరీష్‌లకు పంపగా, ఈ చిత్రాలు ఇప్పటికి అయిదు వేల యేం డ్ల కింద చిత్రించిన రాతిచిత్రాలుగా గుర్తించారు. ఇవి ఆనాటి పురామానవుల జీవనసంస్కృతికి, జీవన విధానానికీ సాక్ష్యాలుగా నిలిచివున్నాయి. అడవి ప్రాంతం ఎక్కువగా ఉండి, నీటి లభ్యత ఉండటంతో వీరు ఆహారం కోసం ఇక్కడ నివశించి ఉంటారు. వీరి వెంట కౌండిన్య భార్గవశర్మ, డేవిడ్, జయరాజ్ పాల్గొన్నారు.

## జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమని, కులాలుకు, మతాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్న ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందని వైకాపా మండల కన్వీనర్ బిజ్జం సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని పులిపాడు, తండా పంచాయతీ లలో బుధవారం ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల కాలంలో జగన్ చేసిన అభివృద్ధి ఏ ముఖ్యమంత్రి చేయ లేదన్నారు. నవ రత్నాలతో పేదల జీవితంలో పెను మార్పు వచ్చిందని అన్నారు. పేద విద్యార్థులకు విదేశీ విద్యను అందుబాటులోకి తెచ్చారాని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.టి.సి రత్న రాజు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కొరకు ఒప్పందం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్సి ఏకాడమీ భారత ప్రభుత్వ సంస్థ (మినిస్ట్రీస్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ) సంస్థలో విద్యార్థినిలకు నైపుణ్య అభివృద్ధి శిక్షణ కోసం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. జరిగిన కార్యక్రమంలో ఒప్పందంపై సి ఎస్ సి అకాడమీ ప్రతినిధులు సంతకాలు చేశారన్నారు. ఈ ఒప్పందం ద్వారా యు జి (అండర్ గ్రాడ్యుయేట్ ) చేస్తున్న ఎస్టి, ఎస్సీ విద్యార్థులతో పాటు అన్ని వర్గాల విద్యార్థినులకు నైపుణ్య శిక్షణ పై అవగాహన జరుగుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇటువంటి అవకాశాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తమ డిగ్రీ తో పాటు అదనపు సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరం అని తెలిపా రు. ఈ కార్యక్రమంలో సి ఎస్ సి అకాడమీ ప్రతిని ధులు రామ్మోహన్రావు, వివిధ విభాగాని పతులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జనసేన సమన్వయకర్తగా ఉసా రాజేష్



వేమూరు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ వేమూరు నియోజకవర్గ సమన్వయకర్తగా వేమూరు మండల పార్టీ అధ్యక్షుడు ఊస రాజేష్‌ను నియమిస్తూ జిల్లా పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు ఉత్తర్వు లు జారీ చేశారు. జనసేన తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశాలలో పాల్గొనేందుకు రాజేష్ ను సమన్వయ కర్తగా నియమించినట్లు రాజేష్ తెలియ జేశారు. తన నియమకానికి కృషిచేసిన పార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహ ర్ కు ఇతర పార్టీ నాయకులకు ఊసా రాజేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. బుద వారం జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు నాదెండ్ల మనోహర్ కలిసి పుష్పగుచ్చం అందించారు.



## ప్రభుత్వమే రాజ్యాంగ ఆమోద దినోత్సవంను నిర్వహించాలి

దర్శి, మేజర్‌న్యూస్: తహసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 26వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ రాష్ట్రదళితసేన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కావేటి వెంకటేశ్వరావుకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్రదళితసేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గర్నెపూడి ప్రేమకుమార్ మాట్లాడుతూ భారతావనికి గర్వించదగ్గ రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఈనెల 26వ తేదిన ప్రభుత్వమే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్.టీ, బి.సి, మైనారిటీ దర్శి నియోజకవర్గం నాయకులు రాచపూడి మోషే, మాదిగ మహానాడు దర్శి నియోజ కవర్గం ఇంచార్జి గట్టుపల్లి ప్రసాద్, డీబి ఆర్‌సి దర్శి కన్వీనర్ కావూరి నాగమణి, కోట నాగేంద్రం, గంధం బెంజిమెన్, అనపర్తి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## పశు ఆరోగ్య సంరక్షణ కార్డులు పంపిణీ



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ఏడి వెటర్నరీ కార్యాలయ పరిధిలో బుధవారం పశుసంవర్ధక శాఖ డి.డి.ఏ.రమేష్ బాబు పశు ఆరోగ్య సంరక్షణ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మద్దిపాడు సమీపంలో ఉన్న పాడి రైతు కాకర్ల మధుబాబుకు ఆయన ఈ పశు ఆరోగ్య సంరక్షణ కార్డును అందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ, ప్రతి 6 పశువులకు ఒక కార్డు చొప్పున లేదా ప్రతి 20 గొర్రెలకు, మేకలకు ఒక కార్డు చొప్పున పశుసంవర్ధక శాఖ జారిచేస్తుందని ఆయన తెలిపారు. పశువుకు సంబంధించిన చెవిపోగు సంఖ్య, చేపట్టిన ఆరోగ్య పరిరక్షణ చర్యలు, పునరుత్పత్తి వివరములు, ప్రభుత్వ సేవలు ఈ కార్డులో నమోదు చేయ బడతాయన్నారు. ఈ కార్డు వలన పశు గణన గురించి ఖచితమైన సమాచారం అందుబాటులోకి వచ్చి తద్వారా పశుసంవర్ధక శాఖ చేపట్టవలసిన పధకాలు, సేవలను మెరుగుపరచుకోవడానికి ప్రణాళిక రూపకల్పన బడ్జెట్ కేటాయింపుల వంటి విషయాలు సులభతరమై పశువుల ఉత్పత్తులను పెంచుకునే మార్గాలను అన్వేశించడానికి వీలు అవుతున్నదని డి.డి.ఎ. రమేష్ బాబు తెలి పారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసు కోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎ.డి.డా.కె.సుకన్యరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆటల పోటీలకు 16 మంది కేజీబీవీ విద్యార్థులు ఎంపిక



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: 23న నుంచి 25వ తేదీ వర కు కర్నూల్లో జరుగు రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ స్కూల్ నేమ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-17, అండర్- 19 విభాగంలో జరుగుమల్లి మండలం కే.బిట్ర గుంట కేజీబీవీ పాఠశాల నుంచి 16 మంది క్రీడాకారులుఈ పాఠశాల నుంచి క్రీడాకారులు ఎంపి కైనట్టు పాఠశాలప్ర ధానోపాధ్యాయురాలు ఎన్.స్రవంతి బుధవారంతెలిపారు.

# సమిష్టిగా పని చేసి వైకాపాను కాల గర్భంలో కలుపుదాం



దర్శి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం, జన సేన కల యిక విజయానికి సాంకేతమని, కలసి సమిష్టిగా పనిచేసి వైసీపీని కాల గర్భంలో కలుపుదామని నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త నాదెండ్ల బ్రహ్మం చౌదరి అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం తెలుగు దేశం, జనసేన ల సమావేశం జరిగింది. టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న బ్రహ్మం మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి లేదని, అవినీతి రోజు రోజుకు పెరిగి పోతుందని అన్నారు. జన సేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ బోటుకు రమేష్ మాట్లాడుతూ జగన్ సైకో పరిపాలన నుంచే ప్రజలను కాపాడేందు కు పవన్ కళ్యాణ్ మొదటి నుండి పోరాడుతున్నారని అన్నారు. వైకాపాను గద్దెదించుటయే జనసేన లక్ష్యంగా పని చేస్తునదాని అన్నారు. తెలుగుదేశం - జనసేన పార్టీల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం చౌదరి, జనసేన నియోజకవర్గ ఇంచార్జి బొటుకు రమేష్ బాబు. తెలుగుదేశం పార్టీ దర్శి పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, దర్శి, దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు మండలం పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, నాగులపాటి శివ కోటే శ్వరరావు, పిడతల నేమిలయ్య, కూరపా టి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు, జనసేన ముం డ్లమూరు, కురిచేడు, దర్శి, తాళ్లూరు, దొనకొండ, దర్శి టౌన్ అధ్యక్షులు తోట రామారావు, మాదాల వెంకట శేషయ్య, పుప్పాల భూలక్ష్మి, కూటలప్రసాద్, షేక్ షఫీయుల్లా ఖాన్, చేతరాసి కొండయ్య, ప్రోగ్రాం కమిటీ కో ఆర్డినేటర్లు పసు పులేటి చిరంజీవి, పుప్పాల రుద్ర, ఐటి కో ఆర్డినేటర్ ఉల్లి బ్రహ్మయ్య, నాయకులు పుప్పాల పాపారావు, గుండ్ల భారతి, షేక్ ఇర్షాద్, లక్ష్మి, బండారు సుబ్బారావు పాల్గొన్నారు.

## పేస్‌లో దిశాయాప్‌పై అవగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉమెన్ ఎంప వర్‌మెంట్ ఆధ్వర్యంలో దిశాయాప్ వినియో గంపై అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దిశా పోలీస్ స్టేషన్ నుండి సిహెచ్ శ్రీని వాసరావు డిఎస్పీ, ఎఎస్‌ఐ వి.గౌతమి, హెడ్ కానిస్టేబుల్ యం.వరల క్ష్మి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ దిశా యాప్ గురించి ముఖ్య మైన సమాచారాన్ని కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు తెలియచేశారు. అదే విధంగా అత్యవసర సమయాల్లో తమను రక్షిం చు కోవడానికి మొబైల్‌ను 5సార్లు ఊపడం ద్వారా లేదా ఎస్ఓఎస్‌ని నొక్కడం ద్వారా తమ సమాచారాన్ని పోలీసు లకు చేర్చవచ్చని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాం డెంట్ డైరెక్టర్ డా.వీరాంజనేయులు, ఏఓ యం. రమణబాబు, డీన్ రూపా ఆకాష్, డబ్ల్యు ఈసి కన్వీనర్ ఎన్.వైష్ణవి, కళాశాల మహిళా సిబ్బంది, కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# మధుమేహ వ్యాధిగ్రస్తులు!

## రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకూడదా? అయితే ప్రతిరోజూ ఈ టీ తాగండి ...

ప్రపంచంలో అత్యధికంగా మధుమేహం ఉన్న దేశం భారతదేశం. నిశ్చల జీవనశైలి, పేలవమైన ఆహారపు అలవాట్లు మరియు వంశపారంపర్యంగా ఉన్నవారి వల్ల డయాబెటిస్ వస్తుంది. కానీ డయాబెటిస్ గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ సమస్య సంభవిస్తే, సరైన ఆహారపు అలవాట్లు, ఆరోగ్యకరమైన జీవనశైలి మరియు కొన్ని ఆహారాల సహాయంతో దీనిని నియంత్రించవచ్చు మరియు సుదీర్ఘమైన మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపవచ్చు. ఇంటి వంటలో అత్యంత సువాసన మరియు ఔషధ పదార్థాలలో ఏలకులు ఒకటి. ఏలకులు ఆరోగ్యకరమైన పదార్థం అని మనందరికీ తెలుసు. మీ రోజువారీ ఆహారంలో ఏలకులు జోడించడం వల్ల డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలను నియంత్రించవచ్చు. ఏలకులు ఆహారానికి మంచి సుగంధాన్ని ఇస్తాయి మరియు అనేక ఆరోగ్య సమస్యలను నయం చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి మరియు రోగనిరోధక శక్తిని పెంచడానికి ఏలకులు ఎలా తినాలో ఇప్పుడు మనం వివరంగా పరిశీలిస్తాము. ఏలకులు రకాలు ఏలకులు రెండు రకాలు. అవి నల్ల ఏలకులు మరియు ఆకుపచ్చ ఏలకులు. అయితే వీటిలో, ఆకుపచ్చ ఏలకులు నల్ల ఏలకుల కన్నా ఎక్కువగా ఉపయోగిస్తారు. కానీ ఈ రెండింటిలో ఆరోగ్యాన్ని ప్రోత్సహించే లక్షణాలు ఉన్నాయి. డయాబెటిస్‌ను నిర్వహించడానికి మీరు వీటిలో దేనినైనా ఉపయోగించవచ్చు. ఏలకులు తినడం మధుమేహానికి ఎందుకు సహాయపడుతుందో ఇప్పుడు చూద్దాం. అధిక రక్తంలో చక్కెర మరియు ఏలకులు ఏలకులు యాంటీ ఆక్సిడెంట్లు మరియు యాంటీబయాటిక్ లక్షణాలను కలిగి ఉన్నాయి. ఇది బరువు తగ్గడానికి, రక్తపోటును నియంత్రించడానికి మరియు నిరాశను నివారించడానికి సహాయపడుతుంది. ఏలకులలో యాంటీ ఆక్సిడెంట్లు, శోథ నిరోధక లక్షణాలు మరియు హైపోలిపిడెమిక్ లక్షణాలు ఉన్నాయని వివిధ అధ్యయనాలు చూపించాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచకుండా చక్కెర కోసం మీ కోరికను తీర్చగలదు. రోజూ ఒక టీస్పూన్ ఏలకుల పొడి తీసుకోవడం ప్రిడయాబయాటిస్ పరిస్థితి యొక్క ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవటానికి సహాయపడుతుంది. మీరు డయాబెటిస్ అయితే, చక్కెరను జోడించకుండా 3 రకాల ఏలకుల టీ క్రింద ఇవ్వవచ్చు. మీరు వాటిలో ఒకదాన్ని ఎంచుకుని, ప్రతిరోజూ తాగితే, మీ రక్తంలో చక్కెర



స్థాయి పెరగదు మరియు మీ మొత్తం ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఏలకులు మరియు మిల్క్ టీ లి మొదట ఒక గిన్నెలో ఒక కప్పు నీళ్ళు పోసి , నీరు మరిగేటప్పుడు అందులో, ఏలకుల పొడి మరియు కొద్దిగా టీ పౌడర్ వేసి మరిగించాలి. లి తరువాత చిక్కటి పాలు వేసి తక్కువ వేడి మీద కాసేపు ఉడకబెట్టండి. లి తరువాత అల్లం, కొద్దిగా తులసి ఆకులు వేసి ఉడికించాలి, తర్వాత వడకట్టి, సర్వ్ చేయాలి. అంతే ఏలకులు మిల్క్ టీ సిద్ధంగా ఉంది. లి అల్లం, తులసి మొదలైనవి టీ రుచిని పెంచుతాయి మరియు మరింత పోషకమైనవిగా చేస్తాయి. ఏలకులు మరియు నల్ల మిరియాలు టీ మొదట ఒక గిన్నెలో 1 కప్పు నీరు పోసి మరిగించనివ్వండి. తరువాత 2 ఏలకులు పొడి, 2 మిరియాలు పొడి మరియు ఒక చిన్న ముక్క అల్లం వేసి బాగా ఉడకనివ్వండి. తర్వాత దీన్ని వడకట్టి, వేడిగా ఉండగా త్రాగాలి. కావాలనుకుంటే, దీనికి పాలు జోడించవచ్చు. కానీ పాలు జోడించకపోతే మాత్రమే రుచి బాగా ఉంటుంది. ఏలకులు బ్లాక్ టీ ఏలకులు బ్లాక్ టీ చేయడానికి, ఒక గిన్నెలో ఒక కప్పు నీరు పోసి, 2 ఏలకులు పొడి, కొద్దిగా టీ పౌడర్ వేసి, బాగా మరిగించాలి, తర్వాత వడకట్టండి. మీకు నచ్చితే, చెక్క, అల్లం, లవంగాలు వంటి సుగంధ ద్రవ్యాలతో ఉడకబెట్టి త్రాగవచ్చు. ఫలితాలు మీరు టీ ప్రేమికులైతే, మీరు ఖచ్చితంగా ఏలకుల టీని ఇష్టపడతారు. వాస్తవానికి, మీ రోజువారీ ఆహారంలో ఏలకులు జోడించడానికి ఒక మంచి మార్గం దానితో టీ తాగడం. కాబట్టి మీరు మీ రక్తంలో చక్కెర స్థాయిని పెంచకూడదనుకుంటే, ఇప్పటి నుండి మీరు త్రాగే టీకి ఏలకులు జోడించండి.